# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

## పదవ కాండము

[ తెలుగు ]

## ترجمة معاني القرآن الكريم - الجزء 10

[اللغة التلغو ]

రబువ జాలియాత్

الجاليات بالربوة

అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: - إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري

రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430

islamhouse.com

10

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ (బుఖారీ)
దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు''

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం

## పదవ భాగం - వాలమూ

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్ పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కాముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.


సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ



ప్రకాశకులు :

ఇ దా ర ఫి క్రె ఆ ఖి ర త్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు



Contact Address :

MOULANA ABDUL SALAM UMRI

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.

Phone : 94407 24403

**10**

*ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ (బుఖారీ)*
*దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు''*




# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం

## పదవ భాగం - వాలమూ

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్ పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

ప్రకాశకులు :

**ఇదార ఫిక్రె ఆఖిరత్**

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు

Contact Address :
**MOULANA ABDUL SALAM UMRI**
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.
**Phone : 94407 24403**

41-60 అనువాదం

(41) మీరు యుద్ధ ధనంగా పొందిన దానిలో ఐదవ భాగం అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ, బంధువులకూ, అనాధలకూ, బీదవారికీ, బాటసారులకూ చెందుతుందనే విషయాన్ని మీరు అల్లాహ్‌నూ, నిర్ణయించిన దినం అంటే ఉభయ సైన్యాలు ఢీకొన్నప్పుడు మేము మా దాసుని పై అవతరింపజేసిన విషయాన్ని విశ్వసించినట్లయితే బాగా గుర్తుంచుకోండి. అల్లాహ్‌కు సమస్త విషయాలపై అధికారం ఉంది. (42) ఆ సమయాన్ని జ్ఞాపకం తెచ్చుకోండి. అప్పుడు మీరు లోయకు ఈ ప్రక్కన ఉన్నారు. వారు అటువైపు మకాం చేసారు. మీకు క్రింది వైపున బిడారు ఉంది. ఒక వేళ ముందే మీకూ వారికీ మధ్య యుద్ధం చెయ్యాలి అనే తీర్మానమే జరిగి ఉండినట్లయితే, మీరు తప్పకుండా ఈ సందర్భంలో ఆ తీర్మానాన్ని పాటించకుండా దాటవేసి ఉండేవారు. కాని ఇది అల్లాహ్ తాను తీసుకున్న నిర్ణయాన్ని అమలు పరచటానికి జరిగింది. నాశనం అయ్యేవాడు స్పష్టమైన సూచనతో నశించాలనీ, జీవించవలసిన వాడు స్పష్టమైన సూచనతో జీవించాలని, నిస్సందేహంగా అల్లాహ్ అన్నీ వినేవాడూ అన్నీ తెలిసినవాడూను, (43) ఆ సమయాన్ని జ్ఞాపకం తెచ్చుకోండి. అప్పుడు ఓ ప్రవక్తా ! అల్లాహ్ వారిని నీకు కలలో కొద్దిమందిగా చూపాడు. ఒక వేళ ఆయన వారిని అధిక సంఖ్యలో చూపి ఉన్నట్లయితే మీరు తప్పకుండా ధైర్యాన్ని కోల్పోయి ఉండేవారు. యుద్ధం విషయంలో వివాదానికి గురయ్యేవారు. కాని అల్లాహ్ మాత్రమే మిమ్మల్ని దీనన్నుండి రక్షించాడు. నిస్సందేహంగా ఆయన హృదయాల స్థితిని సైతం తెలుసుకునేవాడు. (44) జ్ఞాపకం తెచ్చుకోండి. యుద్ధ సమయంలో అల్లాహ్ మీ దృష్టికి శత్రువులను కొద్దిమందిగా చూపాడు. వారి దృష్టికి మిమ్మల్ని కొద్దిమందిగా చూపాడు. జరగనున్న దాన్ని అల్లాహ్ అమలు

وَاعْلَمُوا أَنَّمَا غَنِمْتُمْ مِنْ شَيْءٍ فَأَنَّ لِلَّهِ خُمُسَهُ
وَلِلرَّسُولِ وَلِذِي الْقُرْبَىٰ وَالْيَتَامَىٰ وَالْمَسَاكِينِ وَ
ابْنِ السَّبِيلِ إِنْ كُنْتُمْ آمَنْتُمْ بِاللَّهِ وَمَا أَنْزَلْنَا
عَلَىٰ عَبْدِنَا يَوْمَ الْفُرْقَانِ يَوْمَ الْتَقَى الْجَمْعَانِ ۗ
وَاللَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ۝ إِذْ أَنْتُمْ بِالْعُدْوَةِ
الدُّنْيَا وَهُمْ بِالْعُدْوَةِ الْقُصْوَىٰ وَالرَّكْبُ أَسْفَلَ
مِنْكُمْ ۚ وَلَوْ تَوَاعَدْتُمْ لَاخْتَلَفْتُمْ فِي الْمِيعَادِ ۙ
وَلَٰكِنْ لِيَقْضِيَ اللَّهُ أَمْرًا كَانَ مَفْعُولًا ۙ لِيَهْلِكَ
مَنْ هَلَكَ عَنْ بَيِّنَةٍ وَيَحْيَىٰ مَنْ حَيَّ عَنْ
بَيِّنَةٍ ۗ وَإِنَّ اللَّهَ لَسَمِيعٌ عَلِيمٌ ۝ إِذْ يُرِيكَهُمُ اللَّهُ
فِي مَنَامِكَ قَلِيلًا ۖ وَلَوْ أَرَاكَهُمْ كَثِيرًا لَفَشِلْتُمْ
وَلَتَنَازَعْتُمْ فِي الْأَمْرِ وَلَٰكِنَّ اللَّهَ سَلَّمَ ۗ إِنَّهُ
عَلِيمٌ بِذَاتِ الصُّدُورِ ۝ وَإِذْ يُرِيكُمُوهُمْ إِذِ
الْتَقَيْتُمْ فِي أَعْيُنِكُمْ قَلِيلًا وَيُقَلِّلُكُمْ فِي أَعْيُنِهِمْ
لِيَقْضِيَ اللَّهُ أَمْرًا كَانَ مَفْعُولًا ۗ وَإِلَى اللَّهِ
تُرْجَعُ الْأُمُورُ ۝ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِذَا لَقِيتُمْ فِئَةً
فَاثْبُتُوا وَاذْكُرُوا اللَّهَ كَثِيرًا لَعَلَّكُمْ تُفْلِحُونَ ۝
وَأَطِيعُوا اللَّهَ وَرَسُولَهُ وَلَا تَنَازَعُوا فَتَفْشَلُوا وَ
تَذْهَبَ رِيحُكُمْ ۖ وَاصْبِرُوا ۚ إِنَّ اللَّهَ مَعَ الصَّابِرِينَ ۝
وَلَا تَكُونُوا كَالَّذِينَ خَرَجُوا مِنْ دِيَارِهِمْ
بَطَرًا وَرِئَاءَ النَّاسِ وَيَصُدُّونَ عَنْ سَبِيلِ
اللَّهِ ۚ وَاللَّهُ بِمَا يَعْمَلُونَ مُحِيطٌ ۝ وَإِذْ زَيَّنَ
لَهُمُ الشَّيْطَانُ أَعْمَالَهُمْ وَقَالَ لَا غَالِبَ لَكُمُ
الْيَوْمَ مِنَ النَّاسِ وَإِنِّي جَارٌ لَكُمْ ۖ فَلَمَّا تَرَاءَتِ
الْفِئَتَانِ نَكَصَ عَلَىٰ عَقِبَيْهِ وَقَالَ إِنِّي بَرِيءٌ
مِنْكُمْ إِنِّي أَرَىٰ مَا لَا تَرَوْنَ إِنِّي أَخَافُ اللَّهَ ۚ

పరచడానికి చివరకు అన్నీ వ్యవహారాలు అల్లాహ్ వద్దకే
మరలుతాయి. (45) ఓ విశ్వాసులారా ! మీరు ఒక
వర్గాన్ని ఎదుర్కొన్నప్పుడు ధైర్యంగా ఉండండి.
అల్లాహ్‌ను అత్యధికంగా స్మరిస్తూ ఉండండి. మీకు
విజయం కలుగుతుందని ఆశించవచ్చు. (46)
అల్లాహ్‌కూ ఆయన ప్రవక్తకూ విధేయత చూపండి.
పరస్పరం కలహాలకు గురికాకండి. అలా జరిగితే మీలో
బలహీనత ప్రవేశిస్తుంది. మీ శక్తి నశిస్తుంది. సహనంతో
మెలగండి. నిస్సందేహంగా అల్లాహ్ సహనం పాటించే
వారితో ఉంటాడు. (47) తమ గృహాల నుండి
విర్రవీగుతూ ప్రజలముందు తమ గొప్పతనాన్ని
ప్రదర్శిస్తూ తిరిగే వారి మాదిరిగా, అల్లాహ్ మార్గం
నుండి ప్రజలను నిరోధించే వారి మాదిరిగా
ప్రవర్తించకండి. వారు చేస్తున్నదంతా అల్లాహ్‌కు
తెలుసు (48) ఆ సమయాన్ని గుర్తు తెచ్చుకోండి.
అప్పుడు షైతాను వారి చేష్టలను వారి దృష్టికి ఆక
ర్షణీయంగా చేసి చూపాడు. ఇంకా ఇలా అన్నాడు.
''ఈనాడు మిమ్మల్ని ఎవరూ జయించలేరు. నేను
మీతో ఉన్నాను''. కాని రెండు పక్షాలు ఎదురైనప్పుడు
వారు వెన్ను చూపి ఇలా అన్నాడు. ''మీకూ నాకూ
ఎటువంటి సంబంధము లేదు మీరు చూడనివి నేను
చూస్తున్నాను. నేను అల్లాహ్‌కి భయపడుతున్నాను.
అల్లాహ్ అత్యంత కఠినంగా శిక్షించేవాడు. (49)
అప్పుడు కపటులూ హృదయాలలో రోగం
ఉన్నవారూ. అందరూ ఇలా అన్నారు. ''వారిని వారి
ధర్మం పిచ్చివారిగా చేసింది'' నిశ్చయంగా ఎవరు
అల్లాహ్‌ను నమ్ముకుంటారో నిస్సందేహంగా అల్లాహ్
మహాశక్తివంతుడూ, మహా వివేకవంతుడూనూ (50)
దైవదూతలు మరణించిన అవిశ్వాసుల ప్రాణాలను
తీస్తున్నప్పటి దృశ్యాన్ని నీవు గనుక చూడగలిగితే ఎంత
బాగుండేది. వారు వారి ముఖాలపై, పిరుదులపై
కొట్టేవారు ఇంకా ఇలా అనేవారు. ''కాల్చివేసే శిక్షను
రుచి చూడండి. (51) ఇది మీ చేతులు ముందుగా

وَاللّٰهُ شَدِيْدُ الْعِقَابِ ۝ اِذْ يَقُوْلُ الْمُنٰفِقُوْنَ
وَالَّذِيْنَ فِيْ قُلُوْبِهِمْ مَّرَضٌ غَرَّ هٰٓؤُلَآءِ دِيْنُهُمْ ؕ
وَمَنْ يَّتَوَكَّلْ عَلَى اللّٰهِ فَاِنَّ اللّٰهَ عَزِيْزٌ حَكِيْمٌ ۝
وَلَوْ تَرٰٓى اِذْ يَتَوَفَّى الَّذِيْنَ كَفَرُوا الْمَلٰٓئِكَةُ
يَضْرِبُوْنَ وُجُوْهَهُمْ وَاَدْبَارَهُمْ ۚ وَذُوْقُوْا
عَذَابَ الْحَرِيْقِ ۝ ذٰلِكَ بِمَا قَدَّمَتْ اَيْدِيْكُمْ
وَاَنَّ اللّٰهَ لَيْسَ بِظَلَّامٍ لِّلْعَبِيْدِ ۝ كَدَاْبِ اٰلِ
فِرْعَوْنَ ۙ وَالَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ؕ كَفَرُوْا بِاٰيٰتِ اللّٰهِ
فَاَخَذَهُمُ اللّٰهُ بِذُنُوْبِهِمْ ؕ اِنَّ اللّٰهَ قَوِيٌّ شَدِيْدُ
الْعِقَابِ ۝ ذٰلِكَ بِاَنَّ اللّٰهَ لَمْ يَكُ مُغَيِّرًا نِّعْمَةً
اَنْعَمَهَا عَلٰى قَوْمٍ حَتّٰى يُغَيِّرُوْا مَا بِاَنْفُسِهِمْ ۙ وَ
اَنَّ اللّٰهَ سَمِيْعٌ عَلِيْمٌ ۝ كَدَاْبِ اٰلِ فِرْعَوْنَ ۙ
وَالَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ؕ كَذَّبُوْا بِاٰيٰتِ رَبِّهِمْ
فَاَهْلَكْنٰهُمْ بِذُنُوْبِهِمْ وَاَغْرَقْنَآ اٰلَ فِرْعَوْنَ ۚ وَ
كُلٌّ كَانُوْا ظٰلِمِيْنَ ۝ اِنَّ شَرَّ الدَّوَآبِّ عِنْدَ
اللّٰهِ الَّذِيْنَ كَفَرُوْا فَهُمْ لَا يُؤْمِنُوْنَ ۝ اَلَّذِيْنَ
عٰهَدْتَّ مِنْهُمْ ثُمَّ يَنْقُضُوْنَ عَهْدَهُمْ فِيْ
كُلِّ مَرَّةٍ وَّهُمْ لَا يَتَّقُوْنَ ۝ فَاِمَّا تَثْقَفَنَّهُمْ فِي
الْحَرْبِ فَشَرِّدْ بِهِمْ مَّنْ خَلْفَهُمْ لَعَلَّهُمْ يَذَّكَّرُوْنَ ۝
وَاِمَّا تَخَافَنَّ مِنْ قَوْمٍ خِيَانَةً فَانْۢبِذْ اِلَيْهِمْ
عَلٰى سَوَآءٍ ؕ اِنَّ اللّٰهَ لَا يُحِبُّ الْخَآئِنِيْنَ ۝ وَلَا
يَحْسَبَنَّ الَّذِيْنَ كَفَرُوْا سَبَقُوْا ؕ اِنَّهُمْ لَا يُعْجِزُوْنَ ۝
وَاَعِدُّوْا لَهُمْ مَّا اسْتَطَعْتُمْ مِّنْ قُوَّةٍ وَّمِنْ رِّبَاطِ
الْخَيْلِ تُرْهِبُوْنَ بِهٖ عَدُوَّ اللّٰهِ وَعَدُوَّكُمْ وَ
اٰخَرِيْنَ مِنْ دُوْنِهِمْ ۚ لَا تَعْلَمُوْنَهُمْ ۚ اَللّٰهُ
يَعْلَمُهُمْ ؕ وَمَا تُنْفِقُوْا مِنْ شَيْءٍ فِيْ سَبِيْلِ اللّٰهِ
يُوَفَّ اِلَيْكُمْ وَاَنْتُمْ لَا تُظْلَمُوْنَ ۝

సమర్పించి పెట్టిన దానికి ప్రతిఫలం. నిస్సందేహంగా అల్లాహ్ మాత్రం తన దాసులకు అన్యాయం చేసేవాడు ఎంత మాత్రం కాడు. (52) ఇది ఫిర్ఔను జాతి వారికీ, వారి పూర్వపు ప్రజలకు సంభవిస్తూ వచ్చిన విధంగానే వీరికీ సంభవించింది. ఎందుకంటే వారు అల్లాహ్ ఆయతులను విశ్వసించటానికి తిరస్కరించారు. అల్లాహ్ వారిని వారి పాపాలు కారణంగా పట్టుకున్నాడు. నిస్సందేహంగా అల్లాహ్ మహా శక్తి గలవాడు, కఠినంగా శిక్షించేవాడు. (53) ఇది అల్లాహ్ సాంప్రదాయం. ఒక జాతి తన నడవడికను మార్చుకోనంత వరకు, అల్లాహ్ తాను ప్రసాదించిన ఏ అనుగ్రహాన్ని ఉపసంహరించడు. తప్పకుండా అల్లాహ్ తాను ప్రసాదించిన ఏ అనుగ్రహాన్ని ఉపసంహరించడు. తప్పకుండా అల్లాహ్ అన్నీ వింటాడు. అన్నీ తెలిసినవాడు. (54) ఫిర్ఔను జాతి వారికి, పూర్వపు జాతుల వారికీ ఏమి జరిగిందో, అది నియమం ప్రకారమే జరిగింది. వారు తమ ప్రభువు వాక్యాలను తిరస్కరించారు. అప్పుడు మేము వారిని వారి పాపాలకు ఫలితం గా నాశనం చేసాము. ఫిర్ఔను ప్రజలను ముంచివేసాము. వీరందరూ దుర్మార్గులే. (55) నిస్సందేహంగా భూమి పై సంచరించే ప్రాణులన్నిటిలో కెల్లా అల్లాహ్ దృష్టిలో పరమ నీచమైన వారు సత్యాన్ని తిరస్కరించేవారు. విశ్వసించని వారు. (56) వారిలో నీతో ఒప్పందం కుదుర్చుకున్నవారు అవకాశం దొరికినప్పుడల్లా ఆ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తారు. అల్లాహ్‌కు ఎంత మాత్రం భయపడరు. (57) అందువల్ల ఒక వేళ మీకు వారు రణరంగంలో ఎదురైతే, వారికి ఎలా బుద్ధి చెప్పాలంటే అలాంటి వైఖరి అవలంభించనున్నవారు గుణపాఠం నేర్చుకోవాలి. (58) ఒక వేళ మీకు ఏ జాతి వల్లనైనా నమ్మకద్రోహం కలుగుతుందనే భయం ఉంటే, బహిరంగంగా వారి ఒప్పందాన్ని వారు ముందు విసిరి వెయ్యండి. నిస్సందేహంగా అల్లాహ్ నమ్మకద్రోహులను ప్రేమించడు. (59) సత్య తిరస్కారులు తాము గెలిచామనే అనుమానానికి గురికారాదు. నిస్సందేహంగా వారు మమ్మల్ని ఓడించలేరు. (60) మీరు మీ శక్తి మేరకు బలాన్ని, గుర్రాలను వారిని ఎదుర్కోడానికి ఏర్పాటు చేసుకోండి. తద్వారా అల్లాహ్ శతృవులను, మీ శత్రువులను ఇంకా ఇతర శతృవులనూ భయకంపితులుగా చెయ్యండి. అల్లాహ్ మార్గంలో మీరు ఏది ఖర్చు చేసినా దాని పూర్తి ప్రతిఫలం మీ వైపుకు మళ్ళించబడుతుంది. మీకు ఎంత మాత్రం అన్యాయం జరగదు.

---

వెనుకటి వాక్యాల్లో ముస్లిములు అవిశ్వాసులతో యుద్ధం చేయాలని ఆదేశించబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో యుద్ధంలో గెలిచిన తరువాత ఆ యుద్ధ ధనంలో అయిదవ వంతు అల్లాహ్‌కు ఆయన ప్రవక్తకు, పేదలకు చెందుతుందని, మిగిలిన ధనం సైనికులందరిలో పంచి పెట్టడం జరగాలని ఆదేశించబడింది.

**41 వ వాక్యం వ్యాఖ్యానం**

ఈ వాక్యంలో యుద్ధ ధనం పంచి పెట్టే నియమాలు తెలియర్చటం జరిగింది. మీరు నిజంగా విశ్వాసులే అయితే ఈ నియమాలను పాటించమని ముస్లిములకు ఆదేశించబడింది. ఈ వాక్యంలో యౌముల్ ఫుర్ఖాన్ అంటే బద్ర్ యుద్ధదినం అని అర్థం. ఈ రోజే ముస్లిములకు విజయం అవిశ్వాసులకు చారిత్రాత్మక ఓటమి ప్రాప్తమయ్యింది. ఇస్లామ్ సత్యమని అవిశ్వాసం అసత్యమని బహిర్గతమయ్యింది. సత్యం గెలిచింది. అసత్యం ఓడిపోయింది. ఎందుకంటే అల్లాహ్ సత్యం వెంట ఉన్నాడు గనుక.

అంటే మదీనా నగరానికి సమీపంగా ఉన్న ఓ ప్రాంతం ''ఖస్‌లా'' అంటే దూరం అని అవిశ్వాసుల మదీనాకు దూరంగా ఉన్న ప్రాంతంలో ఉన్నారు. ''అర్రక్‌బు'' అంటే అబూసుఫ్‌యాన్ ఆధ్వర్యంలో షామ్ నుండి మక్కా వెళ్తున్న ఒక బిడారం. (తఫ్సీర్అహ్‌సనుల్ బయాన్).

ఈ వ్యాపార ధనాన్ని దోచుకోటానికే ముస్లిములు ఆ వైపు బయలు దేరారు. కాని ఆ వ్యాపార బిడారం తీర ప్రాంత మార్గం గుండా వెళ్ళిపోయింది. అబూజహల్ ఆధ్వర్యంలో ఆయుధాలు కలిగి యున్న సైన్యాన్ని ముస్లిములు ఎదుర్కోవడం జరిగింది. ఈ విధంగా బద్ర్ యుద్ధ సంఘటన ఏర్పడింది. ఒక వేళ ముందే యుద్ధ నిర్ణయం దినం, తేదీ నిర్ణయించుకుంటే వారిలో ప్రతి ఒక్కరూ యుద్ధం జరక్కుండానే పరాజయాన్ని స్వీకరించేవారు. యుద్ధమే జరిగేది కాదు. కాని అల్లాహ్ నిర్ణయం ప్రకారం ఆయుద్ధం జరిగి ఉండవలసి ఉంది.

అందువల్లే ఇటువంటి కారణాలను సృష్టించటం జరిగింది. ఈ విధంగా సత్యాసత్యాలు బహిర్గతం అయ్యాయి. (తఫీఅహ్‌సనుల్ బయాన్)

**43 వ వాక్యం వ్యాఖ్యానం :** – అల్లాహ్ తఆలా ప్రవక్త (స) కు కలలో అవిశ్వాసులను అల్పసంఖ్యలో చూపించాడు. దాన్నే ప్రవక్త (స) తన అనుచరులకు తెలియజేసారు. ఫలితంగా వారిలో ధైర్యం వచ్చింది. ఒక వేళ వారికి అవిశ్వాసుల వాస్తవ సంఖ్యను చూపితే ప్రవక్త అనుచరులు అధైర్యానికి లోనయి, ఈ విషయం లో విబేదాలకు గురయ్యేవారు. కాని అల్లాహ్ వారిని వీటి నుండి రక్షించాడు. (తఫ్సీర్ అహ్‌సనుల్ బయాన్)

అల్లాహ్ సహాయంతో అల్పసంఖ్య అధికసంఖ్యను ఓడించింది.
ఈ రెండు వాక్యాల్లో ఈ అల్లాహ్ మహత్యాన్ని గురించి పేర్కొనడం జరిగింది. అవిశ్వాసుల సంఖ్య విశ్వాసుల కన్నా రెండొంతులు అధికంగా ఉన్నా అల్లాహ్ తన శక్తితో ముస్లిములకు వారిని తక్కువ సంఖ్యలో చూపించి ముస్లిములు బలహీనతకు విబేధాలకు గురి కాకుండా కాపాడాడు. అయితే ఈ సంఘటన రెండు సార్లు జరిగింది. మొదటిసారి ప్రవక్త (స) కు అవిశ్వాసుల సంఖ్యను తగ్గించి చూపించబడింది. అందువల్ల ప్రవక్త (స) అవిశ్వాసుల సంఖ్య అధికంగా లేదని భావించడం జరిగింది. ఈ విషయాన్నే ప్రవక్త (స) తన అనుచరులకు తెలియజేసారు. ఈ కారణంగా ముస్లిములు చైతన్యవంతులై ధైర్యం చేస్తూ ముందడుగు వేస్తూ పోయారు. రెండవసారి యుద్ధమైదానంలో రెండు వర్గాలూ ఎదురెదురుగా నిలబడినప్పుడు ముస్లిములకు అవిశ్వాసుల సంఖ్యను తగ్గించి చూపించడం జరిగింది. వాక్యం చివరిగా ''ఏది ఏమైనా వ్యవహారాలన్నీ అల్లాహ్ వద్దకే మరలుతాయి'' అని ఆదేశించడం జరిగింది.

అల్లాహ్ ఆయన ప్రవక్త (స) విధేయతతో పాటు సహనం తప్పనిసరి.

''సహనం వహించండి'' అంటే మీ మనోవాంఛలను, కోరికలను అదుపులో ఉంచుకోండి తొందరపాటు, నిరాశ, దురాశ, కలవరం మొదలైన వాటికి దూరంగా ఉండండి. నిర్మలమైన మనస్సుతో సరైన నిర్ణయాలు తీసుకుంటూ పని చెయ్యండి. సమస్యలు, కష్టాలు, సంభవించినప్పుడు మీరు తొట్రుపాటుకు గురికాకూడదు. ఉద్రేకాలను రెచ్చగొట్టే సమయాల్లో, ఆగ్రహావేశాలకు గురయి అసామాన్య చేష్టలు చెయ్యరాదు. కష్టాలు వచ్చినప్పుడు, పరిస్థితులు విషమించినపుడు వ్యాకులత చెందకుండా నిలకడగా ఉండాలి. లక్ష్యాన్ని సాధించాలనే అత్యాసకు లోనయి, నష్టకరమైన ఉపాయాన్ని లాభం చేకూర్చేదిగా భావించి తొందరపాటు నిర్ణయాలు తీసుకోరాదు.

తుచ్ఛమైన కాంక్షలకు, ప్రేరణలకు లోనయి బలహీనతకు గురికారాదు. ఈ భావాలన్నీ కేవలం ఒకే పదం '' సబ్ర్'' లో ఇమిడి ఉన్నాయి. ఈ సమస్త విషయాలూ కలిగి ఉన్న సహనశీలురుకే విజయం లభిస్తుందని అల్లాహ్ ఆదేశిస్తున్నాడు.

**47 వ వాక్యం వ్యాఖ్యానం :** అంటే అబూజహల్ సైన్యం అని అర్థం. ఇతడు వెయ్యిమంది సైనికులు, ఆయుధాలు, మేలతాళాలతో ముస్లిములను, ఇతరులను ప్రభావితం చేయటానికి బయలు దేరాడు. అయితే అబూజహల్‌కి మార్గం మధ్యలోనే అబూసుఫియాన్ వ్యాపార బృంధం సురక్షితం గా చేరుతున్నట్లు వార్త అందింది. కాని అతడు తిరుగు ప్రయాణానికి తిరస్కరించాడు. మేము బద్ర్ మైదానం చేరి తనివితీరా త్రాగనంత వరకు ఇంకా ఒంటెను జబహ్ చేసి చుట్టుప్రక్కలవారిని ఆహ్వానించనంతవరకు తిరిగి వెళ్ళం అని గర్వంగా అనసాగాడు.

(తైసీరుల్ ఖుర్‌ఆన్)

**50 వ వాక్యం వ్యాఖ్యానం :** హాఫిజ్ ఇబ్నే కసీర్ ఈ వాక్యానికి బద్ర్ సంఘటనతో సంబంధం ఉన్నా ఈ ఆదేశం అవిశ్వాసులందరికీ వర్తిస్తుందని భావిస్తున్నారు. సూరే అన్‌ఆమ్ 93 వ వాక్యంలో ఇలా ఉంది.'' దైవదూతలు తమ ప్రభువు ఆదేశానుసారం వారిని కొడుతుంటారు.'' ఇంకా అల్లాహ్ తఆలా వారితో '' ఇది మీరు చేసిందానికి ప్రతిఫలం అని అంటాడు.

**55 వ వాక్యం వ్యాఖ్యానం :** ఈ సూరాలోనే 22 వ వాక్యంలో తమ బుద్ధిబలాన్ని ఉపయగించనివారు నీచమైన జంతువుల వంటి వారని అల్లాహ్ సెలవిచ్చాడు. 55 వ వాక్యంలో అవిశ్వాసుల మార్గాన్ని అవలంభించిన వారు నీచమైన జంతువుల వంటి వారని అల్లాహ్ శెలవిచ్చాడు. 55వ వాక్యంలో అవిశ్వాసమార్గాన్ని అవలంభించినవారు నీచమైన జంతువులవంటి వారని ఆదేశించాడు. దీని వల్ల తెలిసిందేమిటంటే బుద్ధిని ఉపయోగించకపోవటం, అవివేకంగా, అంధుల్లా ప్రవర్తించటం మానవ స్థానం నుండి వేరు చేస్తుంది. అవిశ్వాసం అంధత్వానికి, ఫలితం అని అల్లాహ్ ఉపదేశిస్తున్నాడు. అందువల్ల విశ్వాసమార్గం బుద్ధివివేకాల మార్గం అవిశ్వాసం అంధత్వానికి మోరుపేరు. (తర్‌జుమానుల్ ఖుర్‌ఆన్).

**56-58 వాక్యాల వ్యాఖ్యానం :** ప్రత్యేకంగా ఇక్కడ యూదులు సూచించబడ్డారు. ఇక్కడ యూదుల మూడువాదనలు ఉండేవి. ప్రవక్త (స) వారితో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒప్పందం ప్రకారం ఐకమత్యంగా ఉండాలని, మనలో ఏ ఒక్కరొపైనా శత్రువు దాడి చేస్తే అందరం కలసి దాడి చేద్దాం అని నిశ్చయించుకున్నారు.

అయినప్పటికీ వారు ప్రవక్త (స) నూ, ముస్లిములనూ నాశనం చేయటానికి ఖురైష్ ప్రజలతో కలిసి కుట్రలు పన్నసాగారు. కుదుర్చుకున్న ఒప్పందానికి వ్యతిరేకంగా ప్రవర్తించసాగారు. ఇలాంటి మోసగాళ్ళతో ఒప్పందం కుదరదని, బహిరంగంగా దాడికి దిగితే ఎదుర్కోవాలని, ఇంకా మోసగాళ్ళుగా గుర్తించబడిన వాళ్ళతో ఒప్పందం రద్దయిందని ప్రకటించమని ఆదేశించడం జరిగింది. (తర్‌జుమానుల్ ఖుర్‌ఆన్).

<u>ఒప్పందాన్ని గౌరవించటం తప్పనిసరి</u> దీని అర్థం ఏమిటంటే ఒక జాతితో మనకు ఒప్పందం కుదిరి ఉంటే తరువాత ఆ జాతివారు తమ ఒప్పందాన్ని విస్మరించి మనకు వ్యతిరేకంగా ఏదైనా యుద్ధంలో పాల్గొంటే, మనం కూడా ఒప్పందం యొక్క నైతిక బాధ్యతల నుండి విడుదల పొందుతాము. అప్పుడు ఆ జాతితో యుద్ధం చేసే హక్కు మనకు లభిస్తుంది. ఒకవేళ ఇంకో జాతితో మనం యుద్ధం చేస్తూ ఉంటే మనతో ఒప్పందం చేసిన జాతి వ్యక్తులను మన శత్రువులతో పాటు చూస్తే మనం వారిని చంపటానికి, వారితో కఠినంగా వ్యవహరించటానికి ఎంతమాత్రం సందేహించరాదు. ఇంకా ప్రవక్త (స) ఒప్పందం నియమాన్ని విస్తరింపజేసి అన్నీ రంగాల్లోనూ నియమాలను ఏర్పాటు చేసారు.

ఉదా. ''నీతో నమ్మకద్రోహం చేసిన వారికి నువ్వు నమ్మకద్రోహం చేయకు''
59 వ వాక్యం వ్యాఖ్యానం : ఇక్కడ బద్ర్ యుద్ధ మైదానం నుండి ప్రాణాలు రక్షించుకొని పారిపోయిన ఖురైషులు అని అర్థం. వీరు ఎంత మాత్రం మేము అల్లాహ్ పట్టు నుండి తప్పించుకున్నాం అని భావించరాదు. అల్లాహ్ పట్టు నుండి ఎవరు తప్పించుకోగలరు ? ఎవరు ఓడించగలరు. ఎవ్వరూ లేరు. (తైసీరుర్రహ్మాన్)

అవసరం వస్తే వెంటనే యుద్ధం చేయటానికి మీ వద్ద యుద్ధ సామాగ్రి, సైనిక బలమూ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి. ప్రవక్త (స) మెంబరు పై నిలబడి మరోసారి ఇలా అన్నారు. శక్తి అంటే విలువిద్య అని గుర్తుంచుకోండి. (ఇబ్నెమాజా). విలువిద్య, గుర్రపుస్వారీ నేర్చుకోండి. విలువిద్య గుర్రపుస్వారీ కన్నా ఉన్నతమైనది. (సునన్) గుర్రాలు మూడు రకాలు (1) రహ్మానీ అంటే అల్లాహ్ మార్గంలో సేవలందించే గుర్రం (2) షైతానీ అంటే జూదంలో, గుర్రపుపందాలలో ఇంకా ఇతర నిషిద్ధకార్యాలలో ఉపయోగించే గుర్రం (3) సామాన్యమైనది మానవుడు తన అవసరాలకు ఉపయోగించే గుర్రం. (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

ముస్లిములు శక్తివంతంగా మారాలి.
ఈ వాక్యంలో యుద్ధ మైదానంలో అవిశ్వాసులను ఎదుర్కోవడానికి తమ శక్తి మేరకు సైనిక బలాన్ని యుద్ధ సామాగ్రిని, ఆయుధాలను కలిగి సిద్ధంగా ఉండాలని ఆదేశించబడింది. ఆ కాలంలో గుర్రాలకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉండేది. అందువల్లే వాటి గురించి పేర్కొనడం జరిగింది. అరబ్బుల సాంప్రదాయం ప్రకారం యుద్ధ సమయం వస్తే సైనికులు తమ వద్ద ఉన్న ఆయుధాలతో యుద్ధానికి సిద్ధమయ్యేవారు, కాని ఈ వాక్యంలో సైనిక బలం, ఆయుధ బలం, యుద్ధసామాగ్రి సాధ్యమైనంత అధికంగా సమకూర్చుకొని సిద్ధమవ్వాలని ఆదేశించబడింది. ఈనాడు యుద్ధంలో విమానాలకూ టాంకులకు ప్రాముఖ్యత ఉన్నట్లే ఆనాడు గుర్రాలకు ప్రాముఖ్యత ఉండేది.

ప్రవక్త (స) మేలుజాతి గుర్రాలంటే చాలా ఇష్టపడేవారు. జరీర్‌బిన్ అబ్దుల్లాహ్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ఒకసారి ప్రవక్త (స) గుర్రాల నుదుటి పై తన చేతివ్రేలితో నిమురుతున్నట్లు ఇంకా తన నోటితో ''గుర్రాలనుదుటిలో తీర్పు దినం వరకు మేలు, శుభం ప్రతిఫలం, యుద్ధ ధనం ఉంచబడిందని పలుకుతూ ఉండగా నేను చూసాను.

అల్లాహ్ మరియు మీ శత్రువులపై మీ ప్రభావం ఉండాలని, మిమ్మల్ని బలహీనులుగా వారు భావించకూడదని మీపై దాడి చేసే ధైర్యం వారికి కలుగకూడదని, మిమ్మల్ని యుద్ధ సన్నాహాలకు ప్రోత్సహించడం జరిగింది, ఈ

లక్ష్యానికి మీరు ఏది ఖర్చు చేసినా ధన, మాన, ప్రాణాలు, సమయం, ప్రయత్నం, ఇవన్నీ వృధా కావనీ వీటికి తప్పకుండా ప్రతిఫలం లభిస్తుందని సెలవియ్యబడింది. ఈ ఆదేశాలు కేవలం ఒక ప్రత్యేక కాలానికి కాకుండా అన్నీ కాలాలకు వర్తిస్తాయి.

---

## 61-75 వాక్యాల అనువాదం

(61) ఓ ప్రవక్తా ! ఒక వేళ వారు శాంతి ఒప్పందాల వైపు మొగ్గు చూపితే నాటికి నీవు సమ్మతించు, అల్లాహ్ పై భారం వెయ్యి. ఆయనే అన్న వినేవాడూ. అన్నీ తెలిసినవాడూను. (62) ఒక వేళ నిన్ను వారు మోసం చేయదలచుకుంటే నిస్సందేహంగా నీకు అల్లాహ్ చాలు. ఆయనే తన సహాయంతోనూ, ముస్లిముల ద్వారానూ నిన్ను ఆదుకున్నాడు. (63) ఇంకా ముస్లిముల మధ్య ప్రేమానురాగాలు కల్పించినవాడు. ఒక వేళ నీవు భూ సంపదనంతా ఖర్చుపెట్టినా వారి హృదయాలను పరస్పరం కలిపి ఉండేవాడవు కావు. కానీ అల్లాహ్ వారి మనస్సులను కలిపాడు. నిస్సందేహంగా ఆయన మహా శక్తివంతుడు మహా వివేకవంతుడు. (64) ఓ ప్రవక్తా ! నీకూ, నిన్ను అనుసరించే విశ్వాసులకూ అల్లాహ్‌యే చాలు. (65) ఓ ప్రవక్తా ! ముస్లిములను యుద్ధానికి ప్రోత్సహించుము. మీలో ఇరవై మంది ధైర్యం గలవారు వారి రెండు వందల మందిని జయిస్తారు. వంద మంది ఉంటే వేయి మంది తిరస్కారులను జయిస్తారు. ఎందుకంటే వారు బుద్ధిహీనులు. (66) ఇప్పుడు అల్లాహ్ మీ భారాన్ని తేలికచేసాడు. ఇంకా మీలో బలహీనత ఉందని ఆయనకు తెలుసు. కనుక మీలో సహన స్థైర్యాలు గల వందమంది రెండు వందల మందినీ, ఇంకా వేయిమంది రెండు వేల మందిని అల్లాహ్ ఆజ్ఞానుసారం జయించగలరు. అల్లాహ్ సహనం గలవారితో ఉన్నాడు. (67) భూమిలో శత్రువులను పూర్తిగా అణచనంత వరకు, తన వద్ద యుద్ధ ఖైదీలను ఉంచుకోవడం అనేది ఏ ప్రవక్తకూ తగదు. మీరు ఇహలోక ప్రయోజనాలను కోరుకుంటున్నారు . కాని అల్లాహ్ పరలో కాన్ని

وَإِنْ جَنَحُوْا
لِلسَّلْمِ فَاجْنَحْ لَهَا وَتَوَكَّلْ عَلَى اللّٰهِ ۚ إِنَّهٗ هُوَ
السَّمِيْعُ الْعَلِيْمُ ۝ وَإِنْ يُّرِيْدُوْا أَنْ يَّخْدَعُوْكَ
فَإِنَّ حَسْبَكَ اللّٰهُ ۚ هُوَ الَّذِيْ أَيَّدَكَ بِنَصْرِهٖ وَ
بِالْمُؤْمِنِيْنَ ۝ وَأَلَّفَ بَيْنَ قُلُوْبِهِمْ ۚ لَوْ أَنْفَقْتَ مَا
فِي الْأَرْضِ جَمِيْعًا مَّا أَلَّفْتَ بَيْنَ قُلُوْبِهِمْ
وَلٰكِنَّ اللّٰهَ أَلَّفَ بَيْنَهُمْ ۚ إِنَّهٗ عَزِيْزٌ حَكِيْمٌ ۝
يٰأَيُّهَا النَّبِيُّ حَسْبُكَ اللّٰهُ وَمَنِ اتَّبَعَكَ مِنَ
الْمُؤْمِنِيْنَ ۝ يٰأَيُّهَا النَّبِيُّ حَرِّضِ الْمُؤْمِنِيْنَ
عَلَى الْقِتَالِ ۚ إِنْ يَّكُنْ مِّنْكُمْ عِشْرُوْنَ صٰبِرُوْنَ
يَغْلِبُوْا مِائَتَيْنِ ۚ وَإِنْ يَّكُنْ مِّنْكُمْ مِّائَةٌ
يَّغْلِبُوْا أَلْفًا مِّنَ الَّذِيْنَ كَفَرُوْا بِأَنَّهُمْ قَوْمٌ
لَّا يَفْقَهُوْنَ ۝ اَلْئٰنَ خَفَّفَ اللّٰهُ عَنْكُمْ وَعَلِمَ
أَنَّ فِيْكُمْ ضَعْفًا ۚ فَإِنْ يَّكُنْ مِّنْكُمْ مِّائَةٌ صَابِرَةٌ
يَّغْلِبُوْا مِائَتَيْنِ ۚ وَإِنْ يَّكُنْ مِّنْكُمْ أَلْفٌ يَّغْلِبُوْا
أَلْفَيْنِ بِإِذْنِ اللّٰهِ ۚ وَاللّٰهُ مَعَ الصّٰبِرِيْنَ ۝ مَا كَانَ
لِنَبِيٍّ أَنْ يَّكُوْنَ لَهٗ أَسْرٰى حَتّٰى يُثْخِنَ فِي
الْأَرْضِ ۚ تُرِيْدُوْنَ عَرَضَ الدُّنْيَا ۖ وَاللّٰهُ يُرِيْدُ
الْآخِرَةَ ۚ وَاللّٰهُ عَزِيْزٌ حَكِيْمٌ ۝ لَوْلَا كِتٰبٌ مِّنَ اللّٰهِ
سَبَقَ لَمَسَّكُمْ فِيْمَا أَخَذْتُمْ عَذَابٌ عَظِيْمٌ ۝ فَكُلُوْا
مِمَّا غَنِمْتُمْ حَلٰلًا طَيِّبًا ۖ وَّاتَّقُوا اللّٰهَ ۚ إِنَّ اللّٰهَ
غَفُوْرٌ رَّحِيْمٌ ۝ يٰأَيُّهَا النَّبِيُّ قُلْ لِّمَنْ فِيْ أَيْدِيْكُمْ
مِّنَ الْأَسْرٰى ۙ إِنْ يَّعْلَمِ اللّٰهُ فِيْ قُلُوْبِكُمْ خَيْرًا

కాంక్షిస్తున్నాడు. అల్లాహ్ శక్తి వంతుడూను వివేకవంతుడూను. (68) ఒక వేళ దీన్ని గురించి అల్లాహ్ ఆదేశం వ్రాయబడి ఉండకపోతే, మీరు తీసుకున్నదానికి పర్యవసానంగా మిమ్మల్ని కఠినంగా శిక్షించడం జరిగేది. (69) మీరు పొందిన ధనాన్ని తినండి. అది ధర్మసమ్మతమైనదీను పవిత్రమైనదీను. అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. నిస్సందేహంగా అల్లాహ్ మన్నించేవాడూ కరుణించేవాడూను. (70) ఓ ప్రవక్తా ! మీ ఆధీనంలో బందీలుగా ఉన్నవారితో ఇలా అను. ''మీ హృదయాలలో ఏ పాటి మంచి ఉందని అల్లాహ్‌కు తెలిస్తే, ఆయన మీ వద్ద నుండి తీసుకున్న దాని కంటే ఎంతో అధికంగా మీకు ప్రసాదిస్తాడు. మీ తప్పులను క్షమిస్తాడు. అల్లాహ్ మన్నించేవాడూ కరుణించేవాడూను'' (71) కాని వారు నీకు ద్రోహం తలపెడితే, ఇంతకు పూర్వం వారు అల్లాహ్‌కు ద్రోహం చేసే ఉన్నారు. ఈ కారణంగా అల్లాహ్ వారిని నీ అధీనంలోకి తెచ్చాడు. అల్లాహ్ కు అంతా తెలుసు, ఆయన వివేచనాపరుడు. (72) విశ్వసించి వలసపోయినవారూ, అల్లాహ్ మార్గంలో తమ ప్రాణాలనూ, సంపదలనూ, ధారపోసి పోరాడినవారు, వలసవచ్చిన వారికి ఆశ్రయ మిచ్చి సహాయం చేసినవారూ, వారే పరస్పరం స్నేహితులు, సంరక్షకులూను. అయితే విశ్వసించి వలసపోనివారు వలసరానంతవరకు వారి సంరక్షణతో మీకు సంబంధం లేదు. ఒకవేళ వారు ధార్మిక వ్యవహారాలలో మీ సహాయం కోరితే, వారికి సహాయం చేయటం మీ విద్యుక్త ధర్మం, కాని మీరు ఒప్పందం కుదుర్చుకున్న జాతికి వ్యతిరేకంగా మాత్రం కాదు. మీరు చేస్తున్నదంతా అల్లాహ్ చూస్తున్నాడు. (73) సత్య తిరస్కారులు పరస్పరం సహాయం చేసుకుంటారు. మీరు పరస్పరం సహాయం చేయకుంటే భూమి పై అల్లకల్లోలం మహా ఉపద్రవం చెలరేగి ఉండేవి. (74) విశ్వసించి అల్లాహ్ మార్గంలో వలసపోయిన వారూ, తమ సమస్తాన్ని ధారపోసిన వారూ, వారికి ఆశ్రయం కల్పించి సహాయం చేసినవారూ, అసలు విశ్వాసులు వారే. వారి పాపాలకు క్షమాపణ, వారికి మంచి ఉపాధి లభిస్తాయి. (75) ఆ తరువాత విశ్వసించి వలస వచ్చినవారు మీతో కలిసి కృషి చేసిన వారు కూడా మీ వారే. కాని అల్లాహ్ గ్రంథం ప్రకారం రక్త సంబంధం గలవారు. పరస్పరం హక్కుదారులు. నిస్సందేహంగా అల్లాహ్‌కు ప్రతి విషయము తెలుసు.

يُؤْتِكُمْ خَيْرًا مِّمَّآ أُخِذَ مِنكُمْ وَيَغْفِرْ لَكُمْ ۗ وَ
اللَّهُ غَفُورٌ رَّحِيمٌ ۝ وَإِن يُرِيدُوا خِيَانَتَكَ
فَقَدْ خَانُوا اللَّهَ مِن قَبْلُ فَأَمْكَنَ مِنْهُمْ ۗ
وَاللَّهُ عَلِيمٌ حَكِيمٌ ۝ إِنَّ الَّذِينَ آمَنُوا وَ
هَاجَرُوا وَجَاهَدُوا بِأَمْوَالِهِمْ وَأَنفُسِهِمْ
فِي سَبِيلِ اللَّهِ وَالَّذِينَ آوَوا وَّنَصَرُوا
أُولَٰئِكَ بَعْضُهُمْ أَوْلِيَاءُ بَعْضٍ ۚ وَالَّذِينَ
آمَنُوا وَلَمْ يُهَاجِرُوا مَا لَكُم مِّن وَلَايَتِهِم
مِّن شَيْءٍ حَتَّىٰ يُهَاجِرُوا ۚ وَإِنِ اسْتَنصَرُوكُمْ
فِي الدِّينِ فَعَلَيْكُمُ النَّصْرُ إِلَّا عَلَىٰ قَوْمٍ بَيْنَكُمْ
وَبَيْنَهُم مِّيثَاقٌ ۗ وَاللَّهُ بِمَا تَعْمَلُونَ بَصِيرٌ ۝
وَالَّذِينَ كَفَرُوا بَعْضُهُمْ أَوْلِيَاءُ بَعْضٍ ۚ إِلَّا
تَفْعَلُوهُ تَكُن فِتْنَةٌ فِي الْأَرْضِ وَفَسَادٌ كَبِيرٌ ۝
وَالَّذِينَ آمَنُوا وَهَاجَرُوا وَجَاهَدُوا فِي
سَبِيلِ اللَّهِ وَالَّذِينَ آوَوا وَّنَصَرُوا أُولَٰئِكَ
هُمُ الْمُؤْمِنُونَ حَقًّا ۚ لَّهُم مَّغْفِرَةٌ وَرِزْقٌ كَرِيمٌ ۝
وَالَّذِينَ آمَنُوا مِن بَعْدُ وَهَاجَرُوا وَجَاهَدُوا مَعَكُمْ
فَأُولَٰئِكَ مِنكُمْ ۚ وَأُولُو الْأَرْحَامِ بَعْضُهُمْ أَوْلَىٰ
بِبَعْضٍ فِي كِتَابِ اللَّهِ ۗ إِنَّ اللَّهَ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ۝

వెనుకటి వాక్యాల్లో ముస్లిములను శక్తివంతంగా మారాలని ఆదేశించబడింది. అవిశ్వాసులు ముస్లిములకు భయపడేటట్లు, యుద్ధం చేసే అవకాశమే రానంతగా సిద్ధంగా ఉండాలని ఆదేశించబడింది. ముస్లిములు ఐకమత్యంగా కలిసి కట్టుగా ఉంటేనే శక్తివంతంగా ఉంటారు. జాతి కోసం తన సమస్తాన్ని అర్పించిన వ్యక్తికి ఇహపరలోకాల్లో తప్పకుండా ప్రతి ఫలం లభిస్తుంది. ఇప్పుడు ఈ వాక్యాల్లో ఒక వేళ అవిశ్వాసులు శాంతి ఒప్పందాలకు ప్రయత్నిస్తే వారితో ఒప్పందం కుదుర్చుకోండి. అని ఆదేశించబడింది.

జీవితంలో యుద్ధం చాలా అవసరం. శత్రువు మనల్ని చంపాలనుకున్నా, మన గౌరవం పై దాడి చేసినా, మన సంపద పై దాడి చేసినా, మన ధార్మిక సంస్కృతి పై దాడి చేసినా మనం మన ధన, మాన, ప్రాణాలను, ధర్మాన్ని రక్షించే నిమిత్తం శత్రువుతో యుద్ధం చేయటం తప్పనిసరి.

వ్యాఖ్యానం :- యుద్ధ సన్నాహాలు సంపూర్ణంగా చేస్తే దాని వల్ల శత్రువు భయపడి శాంతి ఒప్పందాలకు ప్రయత్నిస్తాడు. ఇలాంటి అవకాశం వస్తే సంపూర్ణ శక్తి ఉన్నా ముస్లిములు శాంతి ఒప్పందాలకు సిద్ధం కావాలని ఉపదేశించబడింది. ఈ విధంగా వారు విశ్వసించే ప్రయత్నం చేయవచ్చు. ఇస్లాం స్వీకరించవచ్చు. ముస్లిములు శాంతి ఒప్పందం సమయంలో అల్లాహ్ పై భారం వేయాలి. ఎందుకంటే అవిశ్వాసుల మోసాల నుండి ద్రోహాల నుండి అల్లాహ్ మాత్రమే కాపాడుతాడు. (తైసీరుర్రహ్మాన్)

## <u>ఒప్పందం వల్ల లాభం, శత్రువు కోరితే ఒప్పందం కుదుర్చుకోండి.</u>

ఈ రెండు వాక్యాల్లో (స) ని ఒక వేళ శత్రువు శాంతి ఒప్పందాలను కోరితే శాంతి ఒప్పందాలు కుదుర్చుకోవాలి. ఒక వేళ వారు మీకు మోసం చేయాలనుకుంటే మీకు అల్లాహ్ చాలు.'' అంటే వ్యవహారాల్లో పిరికిపందలుగా వ్యవహరించరాదు. అల్లాహ్ పై భారం వేసి సాహసంగా, వీరత్వంగా ప్రవర్తించాలి. శత్రువు మనసులో ఏముందో అని ఆలోచించకండి. శత్రువు కోరితే యుద్ధానికి, శాంతి చర్చలకు సిద్ధంగా ఉండాలి. శాంతి చర్చలకు అంగీకరిస్తే మీ సద్గుణాలు బహిర్గతమవుతాయి. అందువల్ల ఎప్పుడు యుద్ధానికి సిద్ధంగా ఉండి ఒప్పందాలను అంగీకరించాలి.

ఇక్కడ వెనుకటి అంశాన్ని గురించి విశదపర్చబడింది. అన్నిటి కంటే ముందు ప్రవక్త (స) ను ఇలా ఆదేశించబడింది. '' విశ్వాసులను యుద్ధానికి ప్రోత్సహించు. ఒక వేళ మీరు సంఖ్యలో తక్కువగా ఉన్నా శక్తి సామర్థ్యాలలో చాలా బలంగా ఉన్నారు. అందువల్లే మీ ఇరవై మంది వారి రెండు వందల మందిని, మీ వంద మంది వారి వెయ్యి మందిని ఓడించగలరు. దీని కారణం అల్లాహ్ మీకు దూరదృష్టి ప్రసాదించటమే, వారికి దూరదృష్టి ప్రసాదించకపోవటమే.

ఈనాడు మనం దీన్ని బుద్ధిబలంగా, వివేకంగా, తెలివితేటలుగా పేర్కొంటాము. లక్ష్యాన్ని సాధించాలనే వ్యక్తి బాగా ఆలోచించి పోరాడుతాడు. అతని వద్ద అతని వ్యక్తిగత జీవితం కన్నా అతని లక్ష్యానికే ఎక్కువ విలువ ఉంటుంది. లక్ష్యానికి మించి జీవితానికి కూడా అతని వద్ద ఎలాంటి విలువ ఉండదు. అతడు సామాన్య సైనికుని కంటే అధికంగా శక్తి కలిగి ఉంటాడు. ఇద్దరిలో శారీరక శక్తిలో ఏ మాత్రం వ్యత్యాసం ఉండదు.

**67 వ వాక్యం వ్యాఖ్యానం :-** బద్ర్ యుద్ధంలో శత్రువులు బందీలుగా చిక్కినపుడు ఏం చేయాలి అనే ప్రశ్న తలెత్తింది. అప్పుడు ముస్లిములు చాలా పేదరికంలో, కష్టాల్లో ఉండేవారు. అందువల్ల పరిహారం తీసుకొని వదిలేద్దాం అనే ఆలోచన వచ్చింది. దీన్నే అబూబకర్ (ర) సమర్థించారు. కొందరు వారిని నరికి వేద్దాం అని అభిప్రాయపడ్డారు. ఉమర్ కూడా వీరినే సమర్థించారు. కాని ప్రవక్త (స) అధిక సంఖ్య సమర్థించిన అభిప్రాయం ప్రకారం తీర్పు చేసారు. బంధీలకు బదులుగా పరిహారం తీసుకొని విడిచి పెట్టటం జరిగింది. పరిహారం చెల్లించనివారిని ఆపి వేయడం జరిగింది. (ముస్లిమ్). అప్పుడు ఈ వాక్యం అవతరించింది. (తర్జుమానుల్ ఖుర్‌ఆన్)

ఈ వాక్యంలో బందీలకు బదులుగా పరిహారం తీసుకోవటాన్ని ఖండించటం జరిగింది. వారిని విడిచిపెట్టటం కన్నా నరికివేస్తే బాగుండేదని ఆగ్రహం వ్యక్తం చేయబడింది. ఇక ముందు అలా జరక్కూడదని హెచ్చరించబడింది. ముస్లిములు అవిశ్వాసులపై ఆధిక్యత పొందినపుడు వారిని సమూలంగా నరికి వేయాలి. దీని వల్ల అవిశ్వాసం తల దించుతుంది. ఇస్లాం, ముస్లిముల భయం అవిశ్వాసుల హృదయాల్లో చోటు చేసుకుంటుంది. (తైసీరుల్ ఖుర్‌ఆన్) ''ఇక్కడ మీరు ఇహలోక ధనం ఆశిస్తున్నారు.'' అంటే పరిహారం తీసుకొని ఖైధీలను విడుదల చేయటం అన్నమాట.

**68 వ వ్యాఖ్యానం :-** వ్రాయబడిన విషయంలో వ్యాఖ్యాన కర్తల అభిప్రాయాలు చాలా ఉన్నాయి. కొందరు యుద్ధ ధనం ధర్మసమ్మతం గురించి ఉందని, అంటే జాతకంలో ముస్లిములకు యుద్ధ ధనం దక్కుతుంది. అని వ్రాసి ఉంది. యుద్ధం ధనం వారికి ధర్మ సమ్మతం అవుతుంది అని వ్రాయబడి ఉంది. కొందరు ప్రవక్త (స) ఉండటం వల్లనే దైవశిక్ష అవతరించలేదని అభిప్రాయపడుతున్నారు. (ఫత్‌హుల్‌ఖదీర్, అహ్సనుల్ బయాన్)

''గాయపర్చబడిన పామును వదలటం తనకు ముప్పు తెచ్చుకోవటమే.'' ప్రవక్త (స) ని ఉద్దేశించి ముస్లిములకు ఆదేశించడం జరిగింది. బద్ర్ యుద్ధంలో అవిశ్వాసుల పాదాల క్రింద భూమి కదిలిపోయింది. ముస్లిములు వారిని చంపటానికి బదులు వారిని బంధించడంలో నిమగ్నమయిపోయారు. చాలా మంది అవిశ్వాసులు తప్పించుకుపోయారు. ఆ పై ప్రవక్త (స) ఆదేశం పై ముస్లిములు తాము ఆకలితో ఉండి తమ వద్ద ఉన్న ఎండు రొట్టెలను ఖైదీలకు తినిపించారు. ఆ తరువాత పరిహారం తీసుకొని ఖైదీలను విడిచి పెట్టటం కూడా జరిగింది. దైవవాణి అవతరించకముందు వారిని ఏం చేయాలని సహాబలతో సంప్రదించారు. అబూబకర్ (ర) పరిహారం తీసుకొని వదలి వేయాలని, ఉమర్ (ర) చంపి వేయాలని సలహా ఇచ్చారు. ప్రవక్త (స) అబూబకర్ (ర) సలహాను స్వీకరించి పరిహారాన్ని నిర్ణయించుకున్నారు. తరువాత వారిలో చాలా మంది ఇస్లాం స్వీకరించారు. ఇస్లాం కి అమోఘమైన సేవలందించారు. కాని దైవ వాణి రాకుండా ఈ నిర్ణయం తీసుకోబడింది. అల్లాహ్ తఆలా ఈ వాక్యాలను హెచ్చరికగా అవతరింపజేసాడు. మిమ్మల్ని శత్రువులను వదలి వేయటానికి, ధనం వసూలు చేయటానికి పంపలేదని ఉపదేశించడం జరిగింది. మా ఉద్దేశం కేవలం సత్యా విష్కరణ మాత్రమే. ఇస్లాం సర్వమానవాళి ధర్మంగా ఉద్భవించే వాతావరణం సృష్టించేందుకే ఇదంతా జరుగుతుంది. మిమ్మల్ని మధ్యస్థ సమాజంగా ప్రత్యేక స్థానం కల్పించటం జరిగింది. ఇవన్నీ వాస్తవం కానంతవరకు మీరు యుద్ధ ఖైదీలను ఉంచి పరిహార తీసుకోవటం తగదు. బద్ర్ యుద్ధంలో పూర్తిగా అవిశ్వాసులను నివారించి ఉంటే ఉహద్ యుద్ధానికి

వారిలో సైనికులే ఉండే వారు కారు. మేము అనుమతించకుండా ఉండి ఉంటే మిమ్మల్ని శిక్షించడం జరిగేది. మేము కొన్ని షరతులతో అనుమతి ఇచ్చాం. కాని మీ అనుచరులు సరిగ్గా అర్థం చేసుకోలేదు. ఇది ప్రారంభం గనుక అయిందేదో అయింది. ఇక ముందు దీన్ని విధిగా భావించాలి. ఇన్ని చీవాట్లు పెట్టిన తరువాత తన దయాగుణాన్ని ప్రదర్శిస్తూ మీకు దక్కిన యుద్ధ ధనం పరిశుద్ధమైనదని దీన్ని మీరు అనుభవించవచ్చుని సెలవీయబడింది.

**70 వ వాక్యం వ్యాఖ్యానం :-** ఒక వేళ ఇస్లాం స్వీకరించాలనే ఆలోచనే ఉంటే ఇస్లాం స్వీకరించిన తరువాత మీరు నష్టపరిహారం గా పోగొట్టుకున్న దానికన్నా అధికంగా ప్రసాదించడం జరుగుతుంది. అయితే ఇలాగే జరిగింది. ఖైదీలో ఉన్న అబ్బాస్ (ర) మొదలైనవారు ఇస్లాం స్వీకరించారు. ఆ తరువాత అల్లాహ్ తఆలా ప్రపంచంలోనూ ధన సంపదలను ప్రసాదించాడు.

**71 వ వాక్యం వ్యాఖ్యానం : –** తమ్ము తాము ముస్లిములుగా ప్రదర్శించి మీకు ద్రోహం తలపెట్టదలచిన వారు దీని కన్నా ముందు అవిశ్వాసానికి గురయి అల్లాహ్‌కు ద్రోహం చేసారు. ముస్లిములచేతుల్లో ఖైదీలుగా మారారు. అందువల్ల ఇక ముందు కూడా అవిశ్వాసాన్ని అవలంభిస్తే నీతమమైన, నికృష్టమైన అధోగతికి గురికావటం తప్ప ఇంకేమీ లభించదు. (అహ్‌సనుల్ బయాన్)

ముస్లిములు ఇస్లాం మరియు ఈమాన్ పై ఏకం కావాలి. ఈ వాక్యం నుండి చివరి వరకు ఈమాన్, వలసపోవటానికి ఏకం కావాలని, విశ్వాసం, వలసపోవడం ద్వారా పరస్పరం సహకరించుకోవాలని ఆదేశించబడింది. అజ్ఞాన కాలం నాటి కుటుంబ, వంశ సంబంధాలు, బాధ్యతలు రద్దు చేయబడ్డాయి. విశ్వసించిన వారు వలసపోయి మదీనాలో నివసిస్తున్న, ముస్లిములతో కలసి అవిశ్వాసులతో యుద్ధం చేయిస్తున్నవారు వీరంతా ఒక సంఘం అని వీరు పరస్పరం స్నేహితులని ఆదేశించబడింది. అంటే ఇస్లామీయ సమాజాన్ని కొన్ని ప్రత్యేకతల రీత్యా వ్యవస్థాపనకు బలపర్చుటకు ఆదేశించబడింది ఫలితంగా అన్సార్లు, హాజర్లు అవిశ్వాసులను ఉక్కు గోడలా ఎదుర్కొంటారు.

వలీ అంటే అరబీ భాషలో సమర్థించుట, సహాయకుడు సన్నిహితుడు, బాధ్యుడు అనే అర్థాలు వస్తాయి. హిజ్రత్ తర్వాత మదీనాలో ఏర్పడిన ముస్లిం సమాజానికి ప్రాతిపదిక వంశం, కుటుంబం, బంధుత్వం కాక కేవలం విశ్వాసం, ఇస్లామ్‌గా ఏర్పడ్డాయి. ఇస్లాం కి పూర్వం ప్రజలు వంశం, కుటుంబం, బంధుత్వం అనే ప్రాతిపదికలపై సహాయం చేసేవారు.

కాని ఇస్లాం స్వీకరించిన తర్వాత ఇస్లాం మహత్యం వల్ల ప్రజలు ఒక్కసారిగా మారిపోయారు. మక్కా నుండి మదీనా వలసపోయిన ముస్లిములకు తమ ఇళ్ళను ఇచ్చివేసారు అన్సార్లు. తమ ధనంలో, సంపదలో ముహాజిర్లను భాగస్వాములుగా చేసుకున్నారు. ఇదతా కేవలం విశ్వాసం, ఇస్లాం ప్రాతిపదికన జరిగింది.

ఎక్కడ బంధుత్వాల, కుటుంబాల వంశాల, భాషల, వర్గాల పక్షపాతాలు ఉండవో వాస్తవంగా అదే ముస్లిం సమాజం. ఈ సమాజం సత్యం ప్రాతిపదికన ఏర్పడుతుంది. ఈ సమాజంలో ప్రజలు కేవలం ధార్మిక సాదరత్వం వల్లే పరస్పరం సహాయసహకారాలు అందిస్తారు. ఇతర ఏ స్వలాభాల కోసం కాదు.

73 వ వాక్యం వ్యాఖ్యానం :-

ఒక వేళ ముస్లిములు అల్లాహ్ ఆదేశానుసారం పరస్పరం స్నేహభావం ఉంచకపోతే అవిశ్వాసులతో సంబంధాలు త్రెంచుకోకపోతే చాలా పెద్ద పెద్ద ఉపద్రవాలు సంభవించవచ్చు. ముస్లిములు బలహీనతకు గురవుతారు. అవిశ్వాసులలో కలసిపోతారు. చివరికి ఇస్లాం నుండి వెనుతిరగవచ్చు. ఇలా జరక్కపోయినా అవిశ్వాసుల మూఢాచారాల కు, పద్ధతులకు గురవుతారు. ఒకవేళ ముస్లిములు ఐకమత్యంగా ఉండకపోతే అవిశ్వాసులు వారికి వ్యతిరేకంగా కుట్రలు పన్ని వారొపై దాడి చేయగలరు. ఇంకా వారి ప్రాంతాలను ఆక్రమించటం జరుగుతుంది.

(తైసీరుర్రహ్మాన్)



# సూరతుత్తౌబహ్

**నామకరణం :-** వ్యాఖ్యానకర్తలు దీనికి అనేక రకాల పేర్లు పెట్టారు. వీటిలో రెండు మాత్రమే ప్రాముఖ్యత పొందాయి. ఒకటి తౌబహ్ ఎందుకంటే ఇందులో కొందరు విశ్వాసుల తౌబహ్ గురించి ప్రస్తావించబడింది. రెండవది బరాఅత్ ఎందుకంటే ఇందులో అవిశ్వాసులతో చేసిన ఒప్పందాలన్నీ రద్దు చేయబడ్డాయి. ఖుర్‌ఆన్‌లో ఈ ఒక్క సూరా ప్రారంభంలో మాత్రమే బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్ అని వ్రాయబడి లేదు. దీనిక్కూడా అనేకకారణాలు వ్యాఖ్యాన కర్తలు వ్యక్తపరిచారు.

కాని నిజం చెప్పాలంటే సూరే అన్‌ఫాల్, సూరేతౌబహ్‌లు ఒకే విధంగా ఉన్నాయి. ఈసూరా సూరేఅన్‌ఫాల్ మిగిలిన భాగంలా ఉంది. అందువల్లే ప్రవక్త (స) దీని ప్రారంభంలో బిస్మిల్లాహ్‌ని పేర్కొనలేదు. ప్రవక్తను అనుసరిస్తూ సహాబాలు కూడా దీని ప్రారంభంలో బిస్మిల్లాహ్ వ్రాయలేదు. ఇది పెద్ద సూరాల్లో ఏడవది. ఒక వేళ ఎవరైనా సూరే తౌబహ్ నుండే పఠనం ప్రారంభిస్తే ''బిస్మిల్లాహ్'' పఠించవచ్చును. (అహ్సనుల్ బయాన్)

సూరే అన్‌ఫాల్, సూరే తౌబహ్ లలో యుద్ధం ప్రస్తావన ఉంది. రెండు సూరాల లక్ష్యాలు వేరుగా ఉన్నాయి. అందువల్లే రెంటికీ వేరుగా పేర్లు పెట్టడం జరిగింది. సూరే అన్‌ఫాల్‌లో ముస్లిములను అవిశ్వాసులకు వ్యతిరేకంగా ఏకంకావాలని, తమ నాయకుని ఆజ్ఞాపాలన చేయాలని ఆదేశించబడింది. సూరే తౌబహ్ లో అవిశ్వాసాన్ని, విగ్రహారాధనను వీడకపోతే మాతో యుద్ధం తప్పదని అవిశ్వాసులను హెచ్చరించడం జరిగింది.

సహాబాలు ముందు సర్వసన్నాహాలు చేసుకొని తర్వాత యుద్ధం చేసారు. అందువల్లే వారు విజయం పొందారు. ఈనాడు ముస్లిములు శత్రువులతో యుద్ధం చేస్తున్నారు. ప్రతి చోట ఓటమిని చవిచూస్తున్నారు. ఎందుకంటే వారు యుద్ధ సన్నాహాలు చేయటం లేదు. యుద్ధ సన్నాహాలు అంటే ముస్లిములంతా ఏకమవ్వాలి. ఐకమత్యంగా ఉండాలి. ఒకే నాయకుని ఆధ్వర్యంలో తమ సర్వస్వాన్ని ధారపోసే భావాలతో ధర్మ సంస్థాపన కొరకు పోరాడాలి. అప్పుడు దైవ సహాయం వల్ల విజయం పొందుతారు.

ఇస్లామీయ ప్రభుత్వం కొరకు ప్రకటన :-

అరబ్ దేశ వ్యవస్థ, యంత్రాంగం అంతా ముస్లిముల చేతుల్లోకి వచ్చిన తర్వాతనే సూరేతౌబహ్ అవతరించింది. ఇస్లామీయ ప్రభుత్వం తప్పనిసరి అయింది. దీని వల్ల అరబ్‌ని శాంతి నిలయంగా మార్చే ప్రయత్నం ఫలిస్తుంది. ఈ సూరాలో ఇస్లామీయ ప్రభుత్వం గురించి ప్రకటించడం జరిగింది. దీని ముఖ్యాంశాలు ఇవి.

(1) అరబ్ నుండి విగ్రహారాధనను పూర్తిగా నిర్మూలించాలి. శాంతి నిలయం చెడులన్నిటి నుండి పరిశుద్ధం కావాలి. స్వదేశం లో ఎలాంటి ఉపద్రవాలు తలెత్తకుండా ఉండాలి.

(2) కాబతుల్లాహ్ బాధ్యతలను ముస్లిములు చేపట్టాలని దాని సరిహద్దుల వరకు ఉన్న విగ్రహారాధన అజ్ఞాన కాలపు మూఢాచారాలను నిర్మూలించాలి.

(3) అరబ్ సంస్కృతి, సామాజిక జీవితం నుండి అజ్ఞానకాలపు జ్ఞాపకాలను చిహ్నలను నాశనం చేయాలి.

(4) అరబ్‌లో ఇస్లాం పూర్తిగా వ్యాపించిన తర్వాత అరబ్ వెలుపలి ప్రాంతాలకు ఇస్లాంని వ్యాపింపచేయాలి. అరబ్ వెలుపల ఉన్న అవిశ్వాసులను వారి అధికారాలను రద్దు చేసి వారిని ఇస్లాంలో ప్రవేశించమని లేదా ఇస్లామీయ ప్రభుత్వానికి లోబటి ఉండేటట్లు వత్తిడి చేయాలని ముస్లిములను ఆదేశించటం జరిగింది.

ఇప్పటివరకు కపటాకారులతో సున్నితంగా వ్యవహరించటం జరిగింది. కాని ఇప్పుడు ఇస్లామీయ ప్రభుత్వం పటిష్టంగా తయారైంది. అతి సులువుగా తమ శత్రువులను ఎదుర్కొనే శక్తి కలిగి ఉంది. అందువల్ల ఇప్పుడు కపటాకారుల పట్ల విగ్రహారాధకుల పట్ల కఠినంగా వ్యవహరించడం జరిగింది.

అందువల్లే ప్రవక్త (స) తబూక్ యుద్ధ సమయంలో ఒక కపటాకారి సువైలమ్ ఇంటికి నిప్పంటించమని ఆదేశించడం జరిగింది. అక్కడ కపటాకారులు ముస్లిములను యుద్ధంలో పాల్గొనకుండా చేయాలని కుట్రలు పన్నుతుండేవారు. ప్రవక్త (స) తబూక్ యుద్ధానంతరం తిరిగి వచ్చి మస్జిదె జిరార్‌ని కూల్చి వేయాలని ఆదేశించారు.

ఇప్పుడు ఇస్లామ్ అరబ్‌లోనే కాక ఇతర ప్రాంతాలకు వ్యాపించింది. ఒంటరిగా ముస్లిమేతరులందరితో పోరాడే సమయం ఆసన్నమయింది. ఈ సమయంలో అల్ప విశ్వాసము చాలా ప్రమాదకరంగా తయారైంది. ఎవరు తబూక్ యుద్ధంలో పాల్గొనకుండా, అలసత్వాన్ని, పిరికితనాన్ని ప్రదర్శించారో వారి పట్ల కఠినంగా ప్రవర్తించడం జరిగింది. విశ్వాసులు, సత్యవంతులలో లక్ష్య సాధన, ధైర్యసాహసాలు సన్నగిల్లకుండా, స్థిరంగా ఉండేందుకు ఇది దోహదపడుతుంది.

---

## 1-22 అనువాదం

(1) అల్లాహ్ తరపు నుండి, ఆయన ప్రవక్త తరపు నుండి విగ్రహారాధకులతో ఒప్పందం కుదుర్చుకున్న మీకు విముక్తి ప్రకటించబడుతుంది. (2) కనుక మీరు దేశంలో నాలుగు నెలలు స్వేచ్ఛగా తిరగండి. మీరు అల్లాహ్‌ను ఓడించలేరని తెలుసుకోండి. ఇంకా అల్లాహ్ సత్య తిరస్కారులను తప్పకుండా అవమానం పాలు చేస్తాడు. (3) గొప్ప హజ్ రోజున సమస్త ప్రజలకు అల్లాహ్ తరపు నుండి ఆయన ప్రవక్త తరపు నుండీ చెయ్యబడే బహిరంగ ప్రకటన ఏమిటంటే, నిస్సందేహంగా అల్లాహ్ విగ్రహారాధకులకు బాధ్యుడు కాడు. ఇంకా ఆయన ప్రవక్త కూడా, ఒక వేళ మీరు పశ్చాత్తాపపడితే అది మీకే మేలు. ఒక వేళ వెను తిరిగితే మీరు అల్లాహ్‌ను ఓడించలేరని గుర్తుంచుకోండి. ప్రవక్తా ! అవిశ్వాసులకు కఠినశిక్ష శుభవార్తను వినిపించు.

(٩) سُوْرَةُ التَّوْبَةِ مَدَنِيَّةٌ (١١٣)

بَرَاءَةٌ مِّنَ اللّٰهِ وَرَسُوْلِهٖۤ اِلَى الَّذِيْنَ عٰهَدْتُّمْ
مِّنَ الْمُشْرِكِيْنَ ۝ فَسِيْحُوْا فِى الْاَرْضِ اَرْبَعَةَ
اَشْهُرٍ وَّاعْلَمُوْۤا اَنَّكُمْ غَيْرُ مُعْجِزِى اللّٰهِ ۙ وَاَنَّ
اللّٰهَ مُخْزِى الْكٰفِرِيْنَ ۝ وَاَذَانٌ مِّنَ اللّٰهِ وَ
رَسُوْلِهٖۤ اِلَى النَّاسِ يَوْمَ الْحَجِّ الْاَكْبَرِ اَنَّ اللّٰهَ
بَرِىْٓءٌ مِّنَ الْمُشْرِكِيْنَ ۙ وَرَسُوْلُهٗ ؕ فَاِنْ تُبْتُمْ
فَهُوَ خَيْرٌ لَّكُمْ ۚ وَاِنْ تَوَلَّيْتُمْ فَاعْلَمُوْۤا اَنَّكُمْ غَيْرُ
مُعْجِزِى اللّٰهِ ؕ وَبَشِّرِ الَّذِيْنَ كَفَرُوْا بِعَذَابٍ
اَلِيْمٍ ۝ اِلَّا الَّذِيْنَ عٰهَدْتُّمْ مِّنَ الْمُشْرِكِيْنَ

(4) మీరు ఒప్పందం కుదుర్చుకున్న అవిశ్వాసులు తప్ప. ఎందుకంటే వారు తమ ఒప్పందం విషయంలో ఎలాంటి కొరత చేయలేదు. మీకు వ్యతిరేకంగా ఎవరికీ సహాయం చేయలేదు. అటువంటి వారితో మీరు ఒప్పందాన్ని గడువు వరకు పాటించండి. నిస్సందేహంగా అల్లాహ్ దైవభీతి గలవారినే ప్రేమిస్తాడు. (5) కనుక నిషిద్ధ మాసాలు గడిచిన తర్వాత విగ్రహారాధకులను చంపివేయండి. ఎక్కడ కనిపిస్తే అక్కడ వారిని పట్టుకోండి, చుట్టుముట్టండి. మాటు వేసి వారి కొరకు పొంచి కూర్చోండి. ఒక వేళ వారు పశ్చాత్తాపపడితే, నమాజును స్థాపిస్తే, జకాత్ చెల్లిస్తే వారిని విడిచి పెట్టండి. నిస్సందేహంగా అల్లాహ్ మన్నించేవాడూ, కరుణించేవాడూను. (6) ఒక వేళ అవిశ్వాసులలో ఎవరైనా శరణు గోరి మీ వద్దకు రాదలిస్తే అతనికి శరణు ఇవ్వండి. అతడు అల్లాహ్ గ్రంథాన్ని వినేవరకు. తరువాత అతన్ని అతని సురక్షిత ప్రాంతం వరకు చేర్చండి. ఇదంతా ఎందుకంటే వారు అజ్ఞానులు గనుక (7) అల్లాహ్ వద్ద, ఆయన ప్రవక్త వద్ద విగ్రహారాధకులతో ఒప్పందం అనేది ఎలా సాధ్యం? అయితే మీరు ''మస్జిదెహరామ్'' వద్ద కుదుర్చుకున్న వారితో తప్ప. వారు మీతో మంచిగా ప్రవర్తించినంత వరకు మీరూ వారితో మంచిగా ప్రవర్తించండి. నిస్సందేహంగా అల్లాహ్ దైవభీతిగలవారిని ప్రేమిస్తాడు. (8) కాని ఇతర విగ్రహారాధకులతో ఎలా సాధ్యం ? మీ పై ప్రాబల్యం ఉంటే మీ విషయంలో బంధుత్వాన్ని లెక్క చేయరు. ఏ ఒప్పందాన్నీ ఖాతరు చెయ్యరు. వారు నోటి మాటలతో మిమ్మల్ని సమాధానపర్చటానికి ప్రయత్నిస్తారు. వారి మనసులు మాత్రం తిరస్కరిస్తున్నాయి. వారిలో చాలా మంది నీచులు. (9) వారు అల్లాహ్ వాక్యాలను అల్ప ధరకు విక్రయించారు. ఇంకా అల్లాహ్ మార్గంలో అవరోధాలు కల్పిస్తున్నారు. వారు చేస్తున్నవన్నీ పాపాలే.

ثُمَّ لَمْ يَنْقُصُوْكُمْ شَيْـًٔا وَّلَمْ يُظَاهِرُوْا عَلَيْكُمْ
اَحَدًا فَاَتِمُّوْٓا اِلَيْهِمْ عَهْدَهُمْ اِلٰى مُدَّتِهِمْ ۭ اِنَّ
اللّٰهَ يُحِبُّ الْمُتَّقِيْنَ ۝ فَاِذَا انْسَلَخَ الْاَشْهُرُ
الْحُرُمُ فَاقْتُلُوا الْمُشْرِكِيْنَ حَيْثُ وَجَدْتُّمُوْهُمْ
وَخُذُوْهُمْ وَاحْصُرُوْهُمْ وَاقْعُدُوْا لَهُمْ كُلَّ مَرْصَدٍ ۚ
فَاِنْ تَابُوْا وَاَقَامُوا الصَّلٰوةَ وَاٰتَوُا الزَّكٰوةَ
فَخَلُّوْا سَبِيْلَهُمْ ۭ اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ۝ وَاِنْ
اَحَدٌ مِّنَ الْمُشْرِكِيْنَ اسْتَجَارَكَ فَاَجِرْهُ حَتّٰى
يَسْمَعَ كَلٰمَ اللّٰهِ ثُمَّ اَبْلِغْهُ مَاْمَنَهٗ ۭ ذٰلِكَ بِاَنَّهُمْ
قَوْمٌ لَّا يَعْلَمُوْنَ ۝ كَيْفَ يَكُوْنُ لِلْمُشْرِكِيْنَ
عَهْدٌ عِنْدَ اللّٰهِ وَعِنْدَ رَسُوْلِهٖٓ اِلَّا الَّذِيْنَ
عٰهَدْتُّمْ عِنْدَ الْمَسْجِدِ الْحَرَامِ ۚ فَمَا اسْتَقَامُوْا
لَكُمْ فَاسْتَقِيْمُوْا لَهُمْ ۭ اِنَّ اللّٰهَ يُحِبُّ الْمُتَّقِيْنَ ۝
كَيْفَ وَاِنْ يَّظْهَرُوْا عَلَيْكُمْ لَا يَرْقُبُوْا فِيْكُمْ
اِلًّا وَّلَا ذِمَّةً ۭ يُرْضُوْنَكُمْ بِاَفْوَاهِهِمْ وَتَاْبٰى
قُلُوْبُهُمْ ۚ وَاَكْثَرُهُمْ فٰسِقُوْنَ ۝ اِشْتَرَوْا بِاٰيٰتِ
اللّٰهِ ثَمَنًا قَلِيْلًا فَصَدُّوْا عَنْ سَبِيْلِهٖ ۭ اِنَّهُمْ
سَاۗءَ مَا كَانُوْا يَعْمَلُوْنَ ۝ لَا يَرْقُبُوْنَ فِيْ
مُؤْمِنٍ اِلًّا وَّلَا ذِمَّةً ۭ وَاُولٰۗىِٕكَ هُمُ الْمُعْتَدُوْنَ ۝
فَاِنْ تَابُوْا وَاَقَامُوا الصَّلٰوةَ وَاٰتَوُا الزَّكٰوةَ
فَاِخْوَانُكُمْ فِي الدِّيْنِ ۭ وَنُفَصِّلُ الْاٰيٰتِ لِقَوْمٍ
يَّعْلَمُوْنَ ۝ وَاِنْ نَّكَثُوْٓا اَيْمَانَهُمْ مِّنْۢ بَعْدِ
عَهْدِهِمْ وَطَعَنُوْا فِيْ دِيْنِكُمْ فَقَاتِلُوْٓا اَىِٕمَّةَ
الْكُفْرِ ۙ اِنَّهُمْ لَآ اَيْمَانَ لَهُمْ لَعَلَّهُمْ يَنْتَهُوْنَ ۝
اَلَا تُقَاتِلُوْنَ قَوْمًا نَّكَثُوْٓا اَيْمَانَهُمْ وَهَمُّوْا
بِاِخْرَاجِ الرَّسُوْلِ وَهُمْ بَدَءُوْكُمْ اَوَّلَ مَرَّةٍ ۭ

(10) ఏ విశ్వాసి విషయంలోనూ వారు బంధుత్వాన్నిలేదా ఒప్పందం నెరవేర్చటాన్ని ఖాతరు చేయరు. ఎల్లప్పుడూ అతిక్రమించేది వారే. (11) ఒకవేళ వారు పశ్చాత్తాపపడితే, నమాజును స్థాపిస్తే, జకాత్ చెల్లిస్తే వారు మీ ధార్మిక సోదరులే. మేము మా ఆదేశాలను విజ్ఞుల కొరకు స్పష్టపరుస్తున్నాము. (12) ఒక వేళ ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత వారు మళ్లీ తమ ప్రమాణాలను భగ్నం చేస్తే మీ ధర్మం విషయంలో దాడులు చేస్తే అవిశ్వాస నాయకులతో యుద్ధం చెయ్యండి. ఎందుకంటే వారి ప్రమాణాలకు ఎలాంటి విలువ లేదు. బహుశా కరవాలం శక్తితోనే వారు మానుకోవచ్చు. (13) తమ వాగ్దానాలను భంగం చేసిన వారితో ప్రవక్తను దేశం నుండి బహిష్కరించాలని నిర్ణయించుకున్న వారితో మీరు యుద్ధం చేయరా ? అతిక్రమించింది వారే, మీరు వారికి భయపడుతున్నారా ? మీరు విశ్వాసులే అయితే మీరు భయపడటానికి అల్లాహ్‌యే అర్హుడు. (14) కనుక వారితో యుద్ధం చెయ్యండి. అల్లాహ్ మీ చేతుల ద్వారా వారిని శిక్షిస్తాడు. వారిని నీచులుగా, హీనులుగా చేసి అవమానం పాలు చేస్తాడు. ఇంకా వారికి వ్యతిరేకంగా మీకు సహాయం చేస్తాడు. అనేక మంది విశ్వాసుల హృదయాలను శాంతింపజేస్తాడు. (15) వారి గుండెల మంటను దూరం చేస్తాడు. ఇంకా తాను కోరిన వారికి పశ్చాత్తాప భాగ్యం కలుగ జేస్తాడు. అల్లాహ్ అన్నీ తెలిసినవాడు, వివేకవంతుడూను. (16) మీరు మిమ్మల్ని విడిచిపెట్టడం జరుగుతుందని అనుకుంటున్నారా ? వాస్తవానికి మీలో ప్రాణాలకు తెగించి పోరాడే వారెవరో, అల్లాహ్‌నూ, ప్రవక్తనూ విశ్వాసులనూ మాత్రమే ఆప్తమిత్రులుగా చేసుకునే వారెవరో ఇంకా అల్లాహ్ చూడనే లేదు. మీరు ఏమి చేసినా అల్లాహ్‌కు తెలుస్తుంది. (17) విగ్రహారాధకులు అల్లాహ్ మసీదులకు సేవకులుగా, సంరక్షకులుగా వ్యవహరించటానికి తగరు ఎందుకంటే వారే స్వయంగా అవిశ్వాసులమని తమకు వ్యతిరేకంగా

أَتَخْشَوْنَهُمْ ۚ فَاللَّهُ أَحَقُّ أَن تَخْشَوْهُ إِن كُنتُم
مُّؤْمِنِينَ (13) قَاتِلُوهُمْ يُعَذِّبْهُمُ اللَّهُ بِأَيْدِيكُمْ
وَيُخْزِهِمْ وَيَنصُرْكُمْ عَلَيْهِمْ وَيَشْفِ صُدُورَ
قَوْمٍ مُّؤْمِنِينَ (14) وَيُذْهِبْ غَيْظَ قُلُوبِهِمْ ۗ
وَيَتُوبُ اللَّهُ عَلَىٰ مَن يَشَاءُ ۗ وَاللَّهُ عَلِيمٌ
حَكِيمٌ (15) أَمْ حَسِبْتُمْ أَن تُتْرَكُوا وَلَمَّا يَعْلَمِ
اللَّهُ الَّذِينَ جَاهَدُوا مِنكُمْ وَلَمْ يَتَّخِذُوا مِن
دُونِ اللَّهِ وَلَا رَسُولِهِ وَلَا الْمُؤْمِنِينَ وَلِيجَةً ۚ
وَاللَّهُ خَبِيرٌ بِمَا تَعْمَلُونَ (16) مَا كَانَ لِلْمُشْرِكِينَ
أَن يَعْمُرُوا مَسَاجِدَ اللَّهِ شَاهِدِينَ عَلَىٰ أَنفُسِهِم
بِالْكُفْرِ ۚ أُولَٰئِكَ حَبِطَتْ أَعْمَالُهُمْ وَفِي النَّارِ
هُمْ خَالِدُونَ (17) إِنَّمَا يَعْمُرُ مَسَاجِدَ اللَّهِ مَنْ آمَنَ
بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ وَأَقَامَ الصَّلَاةَ وَآتَى الزَّكَاةَ
وَلَمْ يَخْشَ إِلَّا اللَّهَ ۖ فَعَسَىٰ أُولَٰئِكَ أَن يَكُونُوا
مِنَ الْمُهْتَدِينَ (18) أَجَعَلْتُمْ سِقَايَةَ الْحَاجِّ
وَعِمَارَةَ الْمَسْجِدِ الْحَرَامِ كَمَنْ آمَنَ بِاللَّهِ وَالْيَوْمِ
الْآخِرِ وَجَاهَدَ فِي سَبِيلِ اللَّهِ ۚ لَا يَسْتَوُونَ عِندَ
اللَّهِ ۗ وَاللَّهُ لَا يَهْدِي الْقَوْمَ الظَّالِمِينَ (19) الَّذِينَ
آمَنُوا وَهَاجَرُوا وَجَاهَدُوا فِي سَبِيلِ اللَّهِ
بِأَمْوَالِهِمْ وَأَنفُسِهِمْ أَعْظَمُ دَرَجَةً عِندَ اللَّهِ ۚ
وَأُولَٰئِكَ هُمُ الْفَائِزُونَ (20) يُبَشِّرُهُمْ رَبُّهُم
بِرَحْمَةٍ مِّنْهُ وَرِضْوَانٍ وَجَنَّاتٍ لَّهُمْ فِيهَا نَعِيمٌ
مُّقِيمٌ (21) خَالِدِينَ فِيهَا أَبَدًا ۚ إِنَّ اللَّهَ عِندَهُ
أَجْرٌ عَظِيمٌ (22)

సాక్ష్యమిస్తున్నారు. వారి కర్మలన్నీ వ్యర్థమైపోయాయి. నరకంలో వారు కలకాలం ఉంటారు. (18) అల్లాహ్‌నూ, అంతిమ దినాన్నీ విశ్వాసించి నమాజును స్థాపించేవారు, జకాత్ చెల్లించేవారూ, కేవలం అల్లాహ్‌కే భయపడేవారు, మాత్రమే అల్లాహ్ మసీదులకు సేవకులూ, సంరక్షకులూ కాగలరు. వీరే సరైన మార్గంలో నడుస్తారు. (19) అల్లాహ్‌నూ, అంతిమ దినాన్నీ విశ్వసించి అల్లాహ్ మార్గంలో ప్రాణాలకు తెగించి కృషి చేసే వ్యక్తితో, హాజీలకు దాహం తీర్చటాన్ని, మస్జిదె హరామ్ సేవలు చెయ్యటాన్ని మీరు సమానంగా భావిస్తున్నారా? అల్లాహ్ వద్ద వారిద్దరూ సమానులు కారు. అల్లాహ్ దుర్మార్గులకు రుజుమార్గం చూపడు. (20) విశ్వసించి అల్లాహ్ మార్గంలో వలసపోయి, తమ ధన ప్రాణాలతో పోరాడిన వారే అల్లాహ్ వద్ద గొప్పవారు. వారే సాఫల్యం పొందేవారు. (21) వారి ప్రభువు వారికి తన కారుణ్యం, తన సంతోషాల శుభవార్తనూ, శాశ్వత భోగాలు గల స్వర్గవనాల శుభవార్తనూ, తెలుపుతున్నాడు. (22) ఎల్లప్పుడూ వారు అందులో ఉంటారు. నిస్సందేహంగా అల్లాహ్ వద్ద ఎంతో గొప్ప ప్రతిఫలం ఉంది.

---

ప్రవక్త (స) తరపున అవిశ్వాసులకు కేవలం నాలుగు మాసాలు గడువు ఇవ్వబడింది. ఇది జిల్ హిజ్జహ్ 10 నుండి ప్రారంభం అయ్యింది. ఇంకా రబీ ఉస్సానీ 10 న ముగిసింది. ఈ గడువులోపల ఇస్లాం స్వీకరించాలి. ఇది అన్ని విధాలా క్షేమకరం. లేదా అరబ్ దేశం నుండి బయటికి పోవాలి. ఒక వేళ ఇస్లాం స్వీకరించకుండా అరబ్ దేశంలో ఉంటే చంపడం జరుగుతుంది. అని తెలియపర్చబడింది. ఈ ఆదేశం నాలుగు మాసాల కన్నా తక్కువ గడువు ఉన్న వారికి ఇవ్వబడింది. అయితే కొందరితో నాలుగు మాసాల కన్నా అధికంగా గడువు ఉన్నవారిని ఇంకా గడువు మిగిలి ఉన్నవారిని పూర్తి గడువు ఇవ్వబడింది. (బుఖారీ, ముస్లిమ్, అబూదావూద్)

**6 వ వాక్యం వ్యాఖ్యానం :** అవిశ్వాసుల్లో కొందరు ఖుర్‌ఆన్ వినాలని, వాస్తవం తెలుసుకోవాలని కుతూహలం గలవారు కూడా ఉన్నారని ఈ వాక్యంలో విశదపర్చబడింది. ఒక వేళ ఎవరైనా యుద్ధ సమయంలో నైనా శరణు కోరితే అతనికి రక్షణ కల్పించండి. అతను కోరినంత సేపు ఉండి ఖుర్‌ఆన్ వినాలి. అతను తిరిగి వెళ్ళ దలచుకుంటే అతన్ని అతని ప్రాంతానికి సురక్షితంగా పంపించే ఏర్పాటు చేయాలి. దీని ఫలితంగా అతను తన సురక్షితమైన నివాసానికి చేరి ఎటువంటి బలవంతం, వత్తిడి లేకుండా ఆలోచిస్తాడు. తనకు నచ్చిన మార్గాన్ని అనుసరిస్తాడు. (తర్జుమానుల్ ఖుర్‌ఆన్).

**7–8 వాక్యాల వ్యాఖ్యానం :** – ఈ వాక్యాల్లో ఒప్పందం రద్దు చేయడం గురించి, ఇంకా వారికి కేవలం నాలుగు నెలలు మాత్రమే గడువు ఇవ్వడం గురించి పేర్కొనబడింది. అల్లాహ్ ఆయన ప్రవక్త తరపు నుండి వాళ్ళకు రక్షణ ఎలా లభిస్తుంది ? వాళ్ళు విశ్వసించలేదు. ప్రవక్త (స) ని అనేక బాధలకు గురి చేసారు. సత్యానికి వ్యతిరేకంగా పోరాడారు. అసత్యాన్ని సమర్థించారు. భూమిపై అల్లకల్లోల్లాన్ని సృష్టించారు. అందువల్ల ప్రవక్త తరుపున ఎలాంటి శాంతి ఒప్పందాలకు అర్హులు కారు. అయితే హుదైబియహ్ సందర్భంగా హరమ్ వద్ద బనీ బిక్ర్‌బిన్‌కనానా'' వారితో ప్రవక్త (స) ఒప్పందం చేసుకున్నారు. వారు మంచిగా ప్రవర్తించినంత వరకు వారితో మంచిగా ప్రవర్తించడం జరుగుతుంది. (తైసీరుర్రహ్మాన్) తరువాత బనీ బిక్ర్ వాళ్ళు కూడా ఒప్పందానికి వ్యతిరేకంగా ప్రవర్తించారు. ఈ సంఘటనను సూచిస్తూ ఇలాంటి వాగ్దాన భంగం చేసే వారితో ఒప్పందం ఎలా కుదురుతుందని, అవకాశం దొరికితే ముస్లిములను ఓడించాలనుకునే వార్పై ఏ మాత్రం దయ చూపవద్దని ఆదేశించబడింది.

**16 వ వాక్యం వ్యాఖ్యానం :-** వెనుకటి అవిశ్వాసులతో యుద్ధం చేయమని ఆదేశించిన తరువాత ఈ వాక్యంలో అల్లాహ్ (త) సహాబాలనుద్దేశించి ప్రపంచంలో మిమ్మల్ని పరీక్షించడం జరుగుతూ ఉంటుందని మిమ్మల్ని పరీక్షించకుండా వదలి పెట్టడం జరగదని ఒకసారి యుద్ధం రూపంలో మరోసారి మరో రూపంలో రావటం జరుగుతుందని, ఆదేశించడం జరిగింది.

ఈ వాక్యంలో ముస్లిములను ప్రవక్త (స) శత్రువులతో స్నేహ సంబంధాలు ఉంచరాదని, వారిని ప్రేమించరాదని ఆదేశించడం జరిగింది. ఎందుకంటే ఇదీ పరీక్షించటానికే.

**17-19 వాక్యాల వ్యాఖ్యానం :-** అల్లాహ్ మసీదులు అంటే మస్జిదెహరామ్. అంటే దైవగృహం మస్జిదెహరామ్ ని నిర్మించడం, సంరక్షించడం విశ్వాసుల బాధ్యతని, అవిశ్వాసుల విగ్రహారాధకుల బాధ్యత కాదని తెలవియ్యబడింది. 18 వ వాక్యంలో బహిరంగంగా వారు చేసే పుణ్యకార్యాలు తవాఫ్, ఉమ్రహ్, హాజీల సేవ చేయటం వీటి వల్ల విశ్వాసం లేని కారణంగా ఎటువంటి ఫలితం లభించదని, ఏ పుణ్యకార్యమైనా విశ్వసించి ప్రవక్త (స) పద్ధతి ననుసరించి చేస్తే ప్రతి ఫలం లభిస్తుందని లేకపోతే శ్రమంతా వృధా అవుతుందని బోధించబడింది.

(అహ్సనుల్ బయాన్)

---

**23-33 వాక్యాల అనువాదం :**

(23) ఓ విశ్వాసులారా ! మీ తండ్రులనూ మీ సోదరులనూ మీ సహచరులుగా చేసుకోకండి. ఒక వేళ వారు విశ్వాసం కంటే అధికంగా అవిశ్వాసానికి ప్రాధాన్యత ఇస్తే. మీలో వారిని సహచరులుగా చేసుకునే వారే దుర్మార్గులు. (24) ఓ ప్రవక్తా ! ఇలా అను, ఒక వేళ మీ తండ్రులు, మీ కుమారులు, మీ సోదరులు, మీ భార్యలు, మీ బంధువులు, మీరు సంపాదించిన ఆస్తిపాస్తులు, నష్టం కలుగుతుందేమోనని భయపడుతున్న మీ వ్యాపారాలు, మీరు ఇష్టపడే మీ గృహాలు. అల్లాహ్ కంటే ఆయన ప్రవక్త కంటే ఆయన మార్గంలో శ్రమించటం కంటే మీకు ఎక్కువ ప్రియమైతే, అల్లాహ్ తన తీర్పును తీసుకువచ్చే వరకు నిరీక్షించండి, అల్లాహ్ పాపాత్ములకు మార్గం చూపడు.'' (25) అల్లాహ్ అనేక సందర్భాలలో మీకు సహాయం చేసి ఉన్నాడు. ఇటీవల హునైన్ సంగ్రామం రోజున ఆయన సహాయం యొక్క మహిమను మీరు చూసి ఉన్నారు. ఆ రోజు మీరు మీ సంఖ్యాబలాన్ని

يَاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَتَّخِذُوْٓا
اٰبَآءَكُمْ وَاِخْوَانَكُمْ اَوْلِيَآءَ اِنِ اسْتَحَبُّوا الْكُفْرَ
عَلَى الْاِيْمَانِ ۭ وَمَنْ يَّتَوَلَّهُمْ مِّنْكُمْ فَاُولٰۗىِٕكَ
هُمُ الظّٰلِمُوْنَ ۝ قُلْ اِنْ كَانَ اٰبَاۗؤُكُمْ وَاَبْنَاۗؤُكُمْ
وَاِخْوَانُكُمْ وَاَزْوَاجُكُمْ وَعَشِيْرَتُكُمْ وَاَمْوَالُ
اقْتَرَفْتُمُوْهَا وَتِجَارَةٌ تَخْشَوْنَ كَسَادَهَا وَ
مَسٰكِنُ تَرْضَوْنَهَآ اَحَبَّ اِلَيْكُمْ مِّنَ اللّٰهِ وَ
رَسُوْلِهٖ وَجِهَادٍ فِيْ سَبِيْلِهٖ فَتَرَبَّصُوْا حَتّٰى يَاْتِيَ
اللّٰهُ بِاَمْرِهٖ ۭ وَاللّٰهُ لَا يَهْدِي الْقَوْمَ الْفٰسِقِيْنَ ۝
لَقَدْ نَصَرَكُمُ اللّٰهُ فِيْ مَوَاطِنَ كَثِيْرَةٍ ۙ وَّيَوْمَ
حُنَيْنٍ ۙ اِذْ اَعْجَبَتْكُمْ كَثْرَتُكُمْ فَلَمْ تُغْنِ عَنْكُمْ
شَيْـــًٔا وَّضَاقَتْ عَلَيْكُمُ الْاَرْضُ بِمَا رَحُبَتْ ثُمَّ
وَلَّيْتُمْ مُّدْبِرِيْنَ ۝ ثُمَّ اَنْزَلَ اللّٰهُ سَكِيْنَتَهٗ عَلٰي

చూసి గర్వపడ్డారు. కాని అది మీకు ఏ విధంగానూ పనికిరాలేదు. భూమి విశాలంగా ఉన్నప్పటికీ మీకు ఇరుకైపోయింది. మీరు వెన్ను చూపి పారిపోయారు. (26) తరువాత అల్లాహ్ తన ప్రశాంతతను తన ప్రవక్తపై విశ్వాసులపై అవతరింపజేసాడు. ఇంకా మీకు కనిపించని సైన్యాలనుదించాడు. సత్య తిరస్కారులను శిక్షించాడు. సత్య తిరస్కారులకు లభించే ప్రతి ఫలం ఇదే. (27) దీని తరువాత అల్లాహ్ తాను కోరిన వారికి పశ్చాత్తాపభాగ్యాన్ని కూడా ప్రసాదిస్తాడు. అల్లాహ్ మన్నించే వాడూ, కరుణించేవాడూను. (28) ఓ విశ్వాసులారా ! నిస్సందేహంగా విగ్రహారాధకులు అపరిశుద్ధులు. కనుక ఈ సంవత్సరం తరువాత వారు మస్జిదెహరామ్ చుట్టు ప్రక్కలకు కూడా రాకూడదు. ఒక వేళ మీకు దారిద్ర్య భయం కలిగితే అల్లాహ్ తలచుకుంటే మిమ్మల్ని తన అనుగ్రహంతో సంపన్నులుగా చెయ్యటం అసంభవం కాదు. నిస్సందేహంగా అల్లాహ్ అన్నీ తెలిసినవాడూ, వివేకం గలవాడూనూ. (29) గ్రంథ ప్రజలలో అల్లాహ్‌నూ, అంతిమ దినాన్నీ విశ్వసించని వారికి, అల్లాహ్, ఆయన ప్రవక్తా నిషిద్ధంగా నిర్ణయించిన దానిని నిషిద్ధంగా భావించని వారికి ఇంకా సత్యధర్మాన్ని యున పరిశుద్ధుడు. ధర్మంగా చేసుకోనివారికీ వ్యతిరేకంగా యుద్ధం చేయండి. వారు స్వయంగా తమ చేతులతో పరిహారం ఇచ్చేవరకూ, లోబడి ఉండే వరకూ. (30) ''ఉజైర్ అల్లాహ్ కుమారుడు'' అని యూదులు అంటారు. '' మసీహ్ అల్లాహ్ కుమారుడు అని క్రైస్తవులు అంటారు. ఇవన్నీ వారి నోటి మాటలు మాత్రమే. వారికి పూర్వం అవిశ్వాసుల మాటలను అనుసరిస్తున్నారు. అల్లాహ్ వారిని నాశనం చేయుగాక ! వారెలా మోసపోతున్నారు. (31) వారు అల్లాహ్‌ను కాదని తమ పండితులను తమ సన్యాసులను తమ ప్రభువులుగా చేసుకున్నారు. ఇంకా ఇదేవిధంగా మర్యమ్ కుమారుడైన మసీహ్‌ను కూడా వాస్తవానికి

رَسُوْلِهٖ وَعَلَى الْمُؤْمِنِيْنَ وَاَنْزَلَ جُنُوْدًا لَّمْ
تَرَوْهَا وَعَذَّبَ الَّذِيْنَ كَفَرُوْا ۭ وَذٰلِكَ جَزَاۗءُ
الْكٰفِرِيْنَ ۝ ثُمَّ يَتُوْبُ اللّٰهُ مِنْۢ بَعْدِ ذٰلِكَ عَلٰي
مَنْ يَّشَاۗءُ ۭ وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ۝ يٰٓاَيُّهَا الَّذِيْنَ
اٰمَنُوْٓا اِنَّمَا الْمُشْرِكُوْنَ نَجَسٌ فَلَا يَقْرَبُوا الْمَسْجِدَ
الْحَرَامَ بَعْدَ عَامِهِمْ هٰذَا ۚ وَاِنْ خِفْتُمْ عَيْلَةً
فَسَوْفَ يُغْنِيْكُمُ اللّٰهُ مِنْ فَضْلِهٖٓ اِنْ شَاۗءَ ۭ اِنَّ
اللّٰهَ عَلِيْمٌ حَكِيْمٌ ۝ قَاتِلُوا الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ
بِاللّٰهِ وَلَا بِالْيَوْمِ الْاٰخِرِ وَلَا يُحَرِّمُوْنَ مَا حَرَّمَ
اللّٰهُ وَرَسُوْلُهٗ وَلَا يَدِيْنُوْنَ دِيْنَ الْحَقِّ مِنَ الَّذِيْنَ
اُوْتُوا الْكِتٰبَ حَتّٰي يُعْطُوا الْجِزْيَةَ عَنْ يَّدٍ وَّهُمْ
صٰغِرُوْنَ ۝ وَقَالَتِ الْيَهُوْدُ عُزَيْرُۨ ابْنُ اللّٰهِ
وَقَالَتِ النَّصٰرَى الْمَسِيْحُ ابْنُ اللّٰهِ ۭ ذٰلِكَ قَوْلُهُمْ
بِاَفْوَاهِهِمْ ۚ يُضَاهِـُٔوْنَ قَوْلَ الَّذِيْنَ كَفَرُوْا مِنْ
قَبْلُ ۭ قٰتَلَهُمُ اللّٰهُ ڽ اَنّٰى يُؤْفَكُوْنَ ۝ اِتَّخَذُوْٓا
اَحْبَارَهُمْ وَرُهْبَانَهُمْ اَرْبَابًا مِّنْ دُوْنِ اللّٰهِ
وَالْمَسِيْحَ ابْنَ مَرْيَمَ ۚ وَمَآ اُمِرُوْٓا اِلَّا لِيَعْبُدُوْٓا
اِلٰهًا وَّاحِدًا ۚ لَآ اِلٰهَ اِلَّا هُوَ ۭ سُبْحٰنَهٗ عَمَّا يُشْرِكُوْنَ ۝
يُرِيْدُوْنَ اَنْ يُّطْفِـُٔـوْا نُوْرَ اللّٰهِ بِاَفْوَاهِهِمْ وَيَاْبَى
اللّٰهُ اِلَّآ اَنْ يُّتِمَّ نُوْرَهٗ وَلَوْ كَرِهَ الْكٰفِرُوْنَ ۝ هُوَ
الَّذِيْٓ اَرْسَلَ رَسُوْلَهٗ بِالْهُدٰى وَدِيْنِ الْحَقِّ
لِيُظْهِرَهٗ عَلَي الدِّيْنِ كُلِّهٖ ۙ وَلَوْ كَرِهَ الْمُشْرِكُوْنَ ۝

ఒకే దేవుని దాస్యం ఎవరూ అర్హులు కారు. చేయమని మాత్రమే వారిని ఆదేశించబడింది. అతను తప్ప ఆరాధనకు తమ వారి సాటి కల్పించే మాటలకు అతీతుడు. (32) వారు తమ నోటితో ఊది అల్లాహ్ జ్యోతిని ఆర్పివేయాలని అనుకుంటున్నారు. కాని అల్లాహ్ తన జ్యోతిని పరిపూర్ణం చెయ్యకుండా వదలి పెట్టటానికి అంగీకరించడు. అవిశ్వాసులకు ఇది ఎంత అయిష్టమైనా సరే. (33) తన ప్రవక్తకు మార్గదర్శకత్వాన్ని, సత్య ధర్మాన్నీ ఇచ్చి పంపినవాడు అల్లాహ్ యే. దానిని ఇతర జీవన వ్యవస్థలన్నిటిపై ఆధిక్యం ప్రసాదించాలని, ఇది విగ్రహారాధకులకు ఎంత అయిష్టమైనా సరే.

---

**వాక్యాల సంబంధం :** వెనుకటి వాక్యాల్లో అవిశ్వాసులకు, విగ్రహారాధకులకు కాబతుల్లాహ్ పై ఎట్టి అధికారము లేదని అల్లాహ్‌నూ అంతిమ దినాన్ని విశ్వసించిన వారు, నమాజును స్థాపించేవారు. జకాత్ చెల్లించేవారు మాత్రమే అల్లాహ్ గృహానికి సంరక్షకులుగా వ్యవహరించగలరని తీర్పు చేయడం జరిగింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో అవిశ్వాసులతో విగ్రహారాధకుతో యుద్ధం చేయమని ఈ విషయంలో బంధుత్వాన్ని గురించి కూడా ఆలోచించ కూడదని, ఒక విశ్వాసి అల్లాహ్‌ను మాత్రమే అధికంగా ప్రేమించాలని అల్లాహ్ కన్నా అధికంగా బంధువులను ప్రేమించుట విశ్వాసానికి వ్యతిరేకం అని ఆదేశించబడింది. ఇంకా గ్రంథ ప్రజలతో కూడా యుద్ధం చేయమని ఇంకా వారి నుండి పరిహారం వసూలు చేయమని ఆదేశించబడింది.

**25-27 వాక్యాల వ్యాఖ్యానం :** ఈ వాక్యాల్లో హునైన్ యుద్ధం గురించి ప్రస్తావించబడింది. ఇది మక్కా మరియు తాయిఫ్‌ల మధ్య ఒక లోయ లాంటి ప్రదేశం. ఇక్కడ హవాజిన్, సఖీఫ్, బనూ హాషిమ్, బనూ సఅద్ మొదలైన అవిశ్వాసుల వర్గాలు ఉండేవి. మీరు విలువిద్యలో నిపుణులు వీరు ముస్లిములతో యుద్ధం చేయటానికి సన్నాహాలు చేస్తున్నప్పుడు ఈ వార్త ప్రవక్త (స) కి అందింది. అప్పుడు ప్రవక్త (స) 12000 మంది సైన్యంతో వీరితో యుద్ధం చేయటానికి హునైన్ బయలు దేరారు. కొందరు సహాబాలు అల్లాహ్‌కి బదులు తమ అధిక సంఖ్యపై నమ్మకం పెరిగింది. ఎందుకంటే అవిశ్వాసుల సంఖ్య కేవలం 4 వేలు మాత్రమే ఉంది. ఒక్కసారిగా ''ఈనాడు మేము అధికంగా ఉన్నాము మేమే గెలుపొందుతాం అని తమ సంతోషాన్ని వ్యక్తం చేయసాగారు. ఇది అల్లాహ్ కి ఎంత మాత్రం నచ్చలేదు. ఫలితంగా హవాజిన్ తెగకు చెందిన వారు విల్లంబులతో ముస్లిములపై అకస్మాత్తుగా దాడి చేసారు. ముస్లిములు నిస్సహాయతకు గురయ్యారు. పారిపోవాలని ప్రయత్నించారు. యుద్ధ మైదానంలో ప్రవక్త (స) ఇంకా సుమారు వందమంది ముస్లిములు మిగిలారు. ప్రవక్త (స) ముస్లిములను ఒక చోట చేర్చటానికి పిలవవలసిందిగా అబ్బాస్ (ర) ని ఆదేశించారు. అతని పిలువు విని ముస్లిములు చాలా సిగ్గుపడ్డారు. మళ్ళీ యుద్ధ మైదానంలోనికి వచ్చేసారు. ముస్లిములందరూ కలసికట్టుగా పోరాడారు. అల్లాహ్ వారికి విజయం ప్రసాదించాడు. అల్లాహ్ వారిపై ప్రశాంతతను అవతరింపజేసాడు. ఫలితంగా వారి హృదయాలనుండి శతృభయం అదృశ్యమయింది. ఆ తరువాత దైవదూతలను అవతరింపజేసి వారికి సహాయం చేసాడు. (అహ్‌సనుల్ బయాన్)

**30 వ వాక్యం వ్యాఖ్యానం :-** యూదులు ఉజైర్ (అ) ని అల్లాహ్ కుమారుడని, క్రైస్తవులు ఈసా (అ) ని అల్లాహ్ కుమారుడని కల్పించేవారు. అల్లాహ్ వారి మూఢ విశ్వాసాలను ఖండిస్తూ ఇవన్నీ మీ ప్రగల్భాలనీ ఆధారం లేని వాదనలని విశదపర్చాడు. వీటిని వీడకపోతే మిమ్మల్ని నాశన చేయడం తథ్యమని ఆదేశించబడింది.

ప్రవక్త (స) విషయంలో కూడా చాలా మంది ముస్లిములు చాలా విషయాలను కల్పించారు. ఇలాంటి వారు ఈ వాక్యం నుండి గుణపాఠం నేర్చుకోవాలి.

ముస్లిములారా ! తప్పుడు వాదలను, ప్రగల్భాలను విడనాడండి. పశ్చాత్తాపం చెందండి. లేదా అల్లాహ్ మిమ్మల్ని నాశనం చేస్తాడు. గుర్తుంచుకోండి. ఉజైర్ (అ) ఈసా(అ) , ప్రవక్త (స) ఇంకా ఇతర ప్రవక్తలందరూ కేవలం దేవుని దాసులు, దైవుని ప్రవక్తలు మరియు మానవులు మాత్రమే. అల్లాహ్ (త) ఇలా ఆదేశించాడు. ''ఓ ప్రవక్తా ! ఇలా పలుకు ''నా ప్రభువు మీరు కల్పించే కల్పితాలకు అతీతుడు పరిశుద్ధుడు నేను కేవలం మానవున్ని మరియు ప్రవక్తను. (బనీ ఇస్రాయిల్ - 93)

**31-33 వాక్యాల వ్యాఖ్యానం :-** యూదులు మార్గదర్శకత్వం కొరకు అల్లాహ్ (త) మూసా (అ) పై తౌరాతును అవతరింపజేసాడు. అదే విధంగా క్రైస్తవుల కొరకు ఈసా (అ) పై ఇంజీలును అవతరింపజేసాడు. కాని వారు తమ ప్రవక్తల మరణానంతరం దైవ గ్రంథాలను వదలి తమ మనోకాంక్షలకు దాసులైపోయారు. ఎవరి మాట వారికి నచ్చితే వారిని అనుసరిస్తారు.

ఇవి దైవ గ్రంథాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అని ఆలోచించరు. వారి పండితులు దేన్ని హరామ్ హలాల్‌గా నిర్ణయిస్తే వాటినే హరామ్ హలాల్ గా స్వీకరిస్తారు. ఈ విధంగా వారు తమ పండితుల అంధానుసరణ ద్వారా ప్రవక్తల బోధనలను మరచిపోయారు. హరామ్ హలాల్ అధికారం కేవలం అల్లాహ్ కు మాత్రమే ఉంది. కాని మీరు ఈ అధికారాన్ని మీ పండితులకు కట్టబెట్టారు. ఈ విధంగా మీరు మీ పండితులను ఆరాధ్యులుగా చేసుకున్నారు. (ఇతర వివరాలకు సూరే బఖరహ్ - 13, 79 చూడండి.) ముస్నద్ అహ్మద్, తిర్మిజీలో అదీ బిన్ హాతిమ్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ఒకసారి అతను ప్రవక్త (స) వద్దకు వచ్చారు. అతని మెడలో వెండితో చేయడిన శిలువ ఉండేది. (అతను అజ్ఞానకాలంలో క్రైస్తవమతం స్వీకరించాడు.) ప్రవక్త (స) సూరే తౌబహ్ 31 వ వాక్యం పఠించారు. అదీబిన్ హాతిమ్'' క్రైస్తవులు తమ పండితులను ఆరాధించటం లేదు కదా ? పఠించటం లేదు కదా ? మరి ఆరాధ్యులు ఏలా చేసుకున్నారు అని ప్రశ్నించారు. ప్రవక్త (స) ఇలా అన్నారు. ''పండితులు హలాల్‌ని హరామ్‌గా హరామ్‌ని హలాల్‌గా చేస్తే వారిని అనుసరించారా లేదా ! ఇదే వారిని ఆరాధ్యులుగా చేసుకోటం (తైసీరుర్రహ్మాన్).

32,33 వాక్యాల్లో ధర్మ వ్యతిరేక పండితుల గురించి, అవిశ్వాస విగ్రహారాధకుల చేష్టల గురించి వివరించబడింది, వీళ్ళు ఇస్లాం కి వ్యతిరేకంగా అపోహలు సృష్టించి ప్రజలను ఇస్లాం నుండి దూరం చేసేవారు ఇలాంటి వారు కుట్రలు పన్ని అల్లాహ్ ధర్మాన్ని నాశనం చేయాలనుకుంటున్నారు. కాని అల్లాహ్ తో ఎవరూ గెలవలేరు. మీ కుట్రలు మీరు చెయ్యండి అల్లాహ్ తన ధర్మాన్ని ప్రపంచమంతా వ్యాపింపజేస్తాడు.

**34-45 అనువాదం :**

(34) ఓ విశ్వాసులారా ! గ్రంథ ప్రజలలో చాలా మంది పండితుల స్థితి సన్యాసుల స్థితి ఎటువంటిదంటే, వారు ప్రజల సొమ్మును అధర్మంగా తింటారు. వారిని అల్లాహ్ మార్గం అనుసరించకుండా నిరోధిస్తారు. వెండి బంగారాలను కూడబెట్టి వాటిని దైవమార్గంలో ఖర్చుపెట్టని వారికి వ్యథాభరితమైన శిక్ష ఉందనే శుభవార్తను తెలియజెయ్యి. (35) వెండి బంగారాలు నరకాగ్నిలో కాల్చబడే ఆ రోజు వాటితో వారి నొసటిపై, వారి ప్రక్కలపై, వారి వీపులపై వాతలు వెయ్యబడతాయి. ఇది మీ కొరకు మీరు కూడబెట్టుకున్నదే. మీరు కూడ బెట్టుకున్న దాన్ని మీరే రుచి చూడండి. (36) యదార్థంగా ఆకాశాన్నీ, భూమినీ అల్లాహ్ సృష్టించినప్పటి నుండి అల్లాహ్ గ్రంథంలో మాసాల సంఖ్య పన్నెండు మాత్రమే. వాటిలో నాలుగు నిషిద్ధమాసాలు. ఇదే సరైన పద్ధతి. కనుక ఈ నాలుగు మాసాలలో మీకు మీరు అన్యాయం చేసుకోకండి. విగ్రహారాధకులతో కలసికట్టుగా పోరాడండి. వారందరూ మీతో పోరాడే విధంగా అల్లాహ్ భయభక్తులు గల వారితోనే ఉంటాడని గుర్తుంచుకోండి. (37) ''నసీ'' అవిశ్వాసంతో అదనపు పాపకార్యం. దీని ద్వారా ఈ అవిశ్వాసులు మార్గ భ్రష్టతకు గురి చెయ్యబడతారు. ఒక సంవత్సరం ఒక మాసాన్ని ధర్మ సమ్మతం చేసుకుంటారు. మరొక సంవత్సరం దాన్నే నిషిద్ధం చేసుకుంటారు. అల్లాహ్ నిషేధించిన మాసాల సంఖ్యను పూర్తి చేయాలనీ, ఇంకా అల్లాహ్ నిషేధించిన దానిని ధర్మ సమ్మతం చేసుకోవాలని, వారి దుష్కార్యాలు వారికి మనోహరమైనవిగా అలంకరించబడ్డాయి. అయితే అల్లాహ్ సత్య తిరస్కారులకు సన్మార్గం చూపడు. (38) ఓ విశ్వాసులారా ! మీకు ఏమయింది ? మీతో అల్లాహ్ మార్గంలో బయల్దేరండి అని ఆదేశించినపుడు మీరు నేలకు అతుక్కుపోయారు. మీరు పరలోకానికి

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡۤا اِنَّ كَثِيۡرًا مِّنَ الۡاَحۡبَارِ وَ
الرُّهۡبَانِ لَيَاۡكُلُوۡنَ اَمۡوَالَ النَّاسِ بِالۡبَاطِلِ وَ
يَصُدُّوۡنَ عَنۡ سَبِيۡلِ اللّٰهِ ؕ وَالَّذِيۡنَ يَكۡنِزُوۡنَ
الذَّهَبَ وَالۡفِضَّةَ وَلَا يُنۡفِقُوۡنَهَا فِىۡ سَبِيۡلِ اللّٰهِ ۙ
فَبَشِّرۡهُمۡ بِعَذَابٍ اَلِيۡمٍ ۙ يَّوۡمَ يُحۡمٰى عَلَيۡهَا
فِىۡ نَارِ جَهَنَّمَ فَتُكۡوٰى بِهَا جِبَاهُهُمۡ وَ جُنُوۡبُهُمۡ
وَظُهُوۡرُهُمۡ ؕ هٰذَا مَا كَنَزۡتُمۡ لِاَنۡفُسِكُمۡ فَذُوۡقُوۡا
مَا كُنۡتُمۡ تَكۡنِزُوۡنَ ۝ اِنَّ عِدَّةَ الشُّهُوۡرِ عِنۡدَ
اللّٰهِ اثۡنَا عَشَرَ شَهۡرًا فِىۡ كِتٰبِ اللّٰهِ يَوۡمَ خَلَقَ
السَّمٰوٰتِ وَ الۡاَرۡضَ مِنۡهَاۤ اَرۡبَعَةٌ حُرُمٌ ؕ ذٰلِكَ
الدِّيۡنُ الۡقَيِّمُ ۙ فَلَا تَظۡلِمُوۡا فِيۡهِنَّ اَنۡفُسَكُمۡ
وَقَاتِلُوا الۡمُشۡرِكِيۡنَ كَآفَّةً كَمَا يُقَاتِلُوۡنَكُمۡ
كَآفَّةً ؕ وَاعۡلَمُوۡۤا اَنَّ اللّٰهَ مَعَ الۡمُتَّقِيۡنَ ۝ اِنَّمَا
النَّسِىۡٓءُ زِيَادَةٌ فِى الۡكُفۡرِ يُضَلُّ بِهِ الَّذِيۡنَ كَفَرُوۡا
يُحِلُّوۡنَهٗ عَامًا وَّيُحَرِّمُوۡنَهٗ عَامًا لِّيُوَاطِـُٔوۡا عِدَّةَ مَا
حَرَّمَ اللّٰهُ فَيُحِلُّوۡا مَا حَرَّمَ اللّٰهُ ؕ زُيِّنَ لَهُمۡ سُوۡۤءُ
اَعۡمَالِهِمۡ ؕ وَاللّٰهُ لَا يَهۡدِى الۡقَوۡمَ الۡكٰفِرِيۡنَ ۝
يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡا مَا لَكُمۡ اِذَا قِيۡلَ لَكُمُ
انۡفِرُوۡا فِىۡ سَبِيۡلِ اللّٰهِ اثَّاقَلۡتُمۡ اِلَى الۡاَرۡضِ ؕ
اَرَضِيۡتُمۡ بِالۡحَيٰوةِ الدُّنۡيَا مِنَ الۡاٰخِرَةِ ۚ فَمَا مَتَاعُ
الۡحَيٰوةِ الدُّنۡيَا فِى الۡاٰخِرَةِ اِلَّا قَلِيۡلٌ ۝ اِلَّا تَنۡفِرُوۡا
يُعَذِّبۡكُمۡ عَذَابًا اَلِيۡمًا ۙ وَّيَسۡتَبۡدِلۡ قَوۡمًا غَيۡرَكُمۡ
وَلَا تَضُرُّوۡهُ شَيۡـًٔا ؕ وَاللّٰهُ عَلٰى كُلِّ شَىۡءٍ قَدِيۡرٌ ۝
اِلَّا تَنۡصُرُوۡهُ فَقَدۡ نَصَرَهُ اللّٰهُ اِذۡ اَخۡرَجَهُ الَّذِيۡنَ

كفروا ثاني اثنين إذ هما في الغار إذ يقول
لصاحبه لا تحزن إن الله معنا ۚ فأنزل الله
سكينته عليه وأيده بجنود لم تروها و
جعل كلمة الذين كفروا السفلى ۗ وكلمة
الله هي العليا ۗ والله عزيز حكيم ﴿٤٠﴾ انفروا
خفافا وثقالا وجاهدوا بأموالكم وأنفسكم
في سبيل الله ۚ ذلكم خير لكم إن كنتم
تعلمون ﴿٤١﴾ لو كان عرضا قريبا وسفرا قاصدا
لاتبعوك ولكن بعدت عليهم الشقة ۚ
وسيحلفون بالله لو استطعنا لخرجنا معكم
يهلكون أنفسهم والله يعلم إنهم لكاذبون ﴿٤٢﴾
عفا الله عنك لم أذنت لهم حتى يتبين
لك الذين صدقوا وتعلم الكاذبين ﴿٤٣﴾ لا
يستأذنك الذين يؤمنون بالله واليوم الآخر
أن يجاهدوا بأموالهم وأنفسهم ۗ والله عليم
بالمتقين ﴿٤٤﴾ إنما يستأذنك الذين لا يؤمنون
بالله واليوم الآخر وارتابت قلوبهم فهم
في ريبهم يترددون ﴿٤٥﴾

బదులు ప్రాపంచిక జీవితాన్ని కోరుకున్నారా ? ప్రాపంచిక జీవితపు సకల సామాగ్రి పరలోక సుఖాల ముందు చాలా స్వల్పమయినవని గుర్తుంచుకోండి. (39) మీరే గనుక లేవకపోతే అల్లాహ్ మీకు వ్యధాభరితమైన శిక్ష విధిస్తాడు. ఇంకా మీ స్థానంలో మరోక సంఘాన్ని ప్రభవింపజేస్తాడు. మీరు అల్లాహ్‌కి ఏ మాత్రం నష్టం కలిగించలేరు. ఆయనకు ప్రతి వస్తువు పై అధికారం ఉంది. (40) ఒక వేళ మీరు ప్రవక్తకు సహాయం చేయకపోతే మరేం ఫర్వాలేదు. అవిశ్వాసులు అతన్ని బహిష్కరించినపుడు, గుహలో వారిద్దరు మాత్రమే ఉన్నప్పుడు. అతడు తన స్నేహితునితో ''విచారపడకు' అల్లాహ్ మన వెంట ఉన్నాడు. '' అని అన్నప్పుడు అల్లాహ్ అతనికి సహాయం చేసాడు. అప్పుడు అల్లాహ్ అతనిపై తన ప్రశాంతతను అవతరింపజేసాడు. మీకు కనిపించని దళాలతో అతనికి సహాయ పడ్డాడు. అవిశ్వాసులవాటను అవమానపరిచాడు. అల్లాహ్ మాట అన్నీ విధాలా సర్వోత్తమమైనది. అల్లాహ్ సర్వ శక్తిసంపన్నుడు మహా వివేకవంతుడూను. (41) తేలిగ్గానైనా, బరువుగానైనా సరే బయలు దేరండి. మీ సంపదలకూ మీ ప్రాణాలకూ తెగించి, అల్లాహ్ మార్గంలో పోరాడండి. మీరే గనుక తెలుసుకుంటే ఇదే మీకు శ్రేయస్కరమైనది.

(42) ఓ ప్రవక్తా ! లాభాలు తేలిగ్గా లభిస్తే, ప్రయాణం సులభతరమైతే వారు తప్పకుండా మీ వెంట రావటానికి సిద్ధపడేవారు. కాని వారికి ఈ మార్గం ఎంతో కష్టతరమైనదిగా కనిపించింది. ఇపుడు వారు అల్లాహ్ పై ప్రమాణం చేసి అంటారు. మేమే గనుక వచ్చే స్థితిలో ఉంటే తప్పకుండా మీ వెంట వచ్చి ఉండేవారం. వారు తమను తాము నాశనం చేసుకుంటున్నారు. వారు అసత్యవాదులని అల్లాహ్ కు బాగా తెలుసు. (43) ఓ ప్రవక్తా ! అల్లాహ్ నిన్ను క్షమిచుగాక, నీవు వారికి అనుమతి ఎందుకు ఇచ్చావు. ఎవరు సత్యవంతులో నీకు తెలిసిపోయేది. అసత్యవాదులను కూడా నీవు తెలుసుకొని ఉండేవాడవు. (44) అల్లాహ్‌ని, అంతిమ దినాన్ని విశ్వసించేవారు తమ ప్రాణాలను తమ సంపదలను తెగించి పోరాడే విషయంలో తమను మన్నించవలసిందిగా నిన్ను ఎన్నటికీ అభ్యర్థించరు. భయభక్తులు గల వారిని గురించి అల్లాహ్ కు బాగా తెలుసు. (45) అల్లాహ్‌ను, అంతిమ దినాన్ని విశ్వసించనివారు తమ సంకోచాలలో ఊగిసలాడేవారు మాత్రమే ఇటువంటి అభ్యర్థనలను చేస్తారు.

**వాక్యాల సంబంధం :-** వెనుకటి వాక్యాల్లో అవిశ్వాసులతో , విగ్రహారాధకులతో గ్రంథ ప్రజలతో యుద్ధం గురించి ప్రస్తావించబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో నిషేధించిన మాసాలలో యుద్ధం చేయకూడదని, రజబ్, జీఖ అదహ్, జిల్ హిజ్జహ్ మరియు ముహర్రమ్ పవిత్ర మాసాలని వీటిలో శాంతి నెలకొల్పాలని ఆదేశించబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో ఓ కపటాకారులారా ! మీరు జిహాద్ నుండి తప్పించుకోజూస్తున్నారు. గుర్తుంచుకోండి ఒక వేళ మీరు ఈ విధంగా ప్రవర్తిస్తే అల్లాహ్‌కు మీరు ఏ మాత్రం నష్టం కలిగించలేరు. మిమ్మల్ని మీరే నష్టపర్చుకుంటారు. అల్లాహ్ మీ స్థానంలో ఇతరుల్ని ప్రభవింపజేస్తాడు. అని హెచ్చరించబడింది. ఆ సంఘటనను గుర్తుకు తెచ్చుకోండి మా ప్రవక్త సౌర్‌గుహలో అతనితో పాటు ఇంకో వ్యక్తి ఉండేవాడు. అంటే అబూబకర్ (ర) జాతి మొత్తం వారి గురించి కరవాలాలు చేతబట్టి గాలిస్తూ ఉండేది. అల్లాహ్ తన ప్రవక్తను రక్షించాడు. మంచి పని చేస్తే దానికి తప్పకుండా ప్రతి ఫలం లభిస్తుంది. దాని వల్ల అల్లాహ్ కు ఎలాంటి లాభం లేదు. ఒక వేళ మీరు ఇస్లాం సేవలో పాల్గొనకపోతే అల్లాహ్ ఇతరుల్ని నియమిస్తాడు. వారు దాన్ని పూర్తిగా నిర్వర్తిస్తారు.

**34-35 వాక్యాల వ్యాఖ్యానం : అహ్‌బార్ అంటే ఒక విషయాన్ని మంచి పద్ధతిలో సమర్పించే వ్యక్తులు.** అందమైన మరియు ఎన్నో హంగులతో అల్లబడిన బట్టను కూడా మెహ్‌బర్ అంటారు. ఇక్కడ అహ్‌బార్ అంటే యూద పండితులు రుహ్‌బాన్ అంటే క్రైస్తవ పండితులు. ఈ రెండు వర్గాలకు చెందిన పండితులు దైవ గ్రంథాలను కలగా పులగం చేసి ప్రజల మనోకాంక్షలకు అనుగుణంగా సమాధానాలను కల్పించేవారు. ప్రజలను అల్లాహ్ మార్గం నుండి దూరం చేసేవారు. ఇంకా ప్రజల నుండి అధర్మంగా ధనాన్ని వసూలు చేసేవారు. మన ప్రవక్త (స) ఇలా భాష్యం పలికారు. మీరు పూర్వపు జాతుల పద్ధతులను అనుసరిస్తారు. ( బుఖారీ – కితాబుల్ ఏతిసామ్) దురదృష్టకరమైన విషయం ఏమిటంటే ఈనాడు ముస్లిము పండితుల పరిస్థితి కూడా ఇలాగే తయారైంది. ప్రజలను ఖుర్‌ఆన్ హదీసుల నుండి దూరం చేసి నరకాగ్నితో తమ పొట్టలను నింపుతున్నారు. అందువల్లే ముస్లిములు ఇలాంటి వారి నుండి తమను తాము కాపాడుకోవాలి. ఖుర్‌ఆన్ హదీసులను మాత్రమే అనుసరించాలి. ఫలితంగా ఉభయులోకాల్లోనూ సాఫల్యం లభిస్తుంది.

**36-37 వాక్యాల వ్యాఖ్యానం :** అవిశ్వాసులు విగ్రహారాధకులు యుద్ధాలు చేయడానికి, ప్రతీకారం తీర్చుకోవడానికి నెలల సంఖ్యలో మార్పులు చేర్పులు చేసేవారు. తమ ఇష్టం వచ్చినట్లుగా నెలల సంఖ్యను పూర్తి చేసేవారు. అల్లాహ్ (త) జీఖఅదహ్, జిల్‌హిజ్జహ్, ముహర్రమ్, రజబ్ మాసాలను పవిత్ర నెలలుగా ధృవీకరించాడు. భూమ్యాకాశాలను సృష్టించినప్పటి నుండి నెలల సంఖ్య ఈ విధంగానే ఉంది. తమ ఇష్టం వచ్చినట్లుగా నెలల్లో మార్పులు చేర్పులు చేసేవారు.

**38-45 వాక్యాల వ్యాఖ్యానం :** ఈ వాక్యాల్లో అల్లాహ్ కపటాకారుల గురించి ప్రస్తావించాడు. వీరిని యుద్ధం గురించి ఆదేశిస్తే రకరకాల కారణాలను చూపేవారు. మేము ఇంట్లోనే ఉంటామని అనుమతి కోరేవారు. ఎందుకంటే వీళ్ళు అల్లాహ్‌ని, తీర్పు దినాన్ని ఎంత మాత్రం విశ్వసించేవారు కారు. అందువల్లే ప్రాపంచిక లాభం కాంక్షించేవారు. సులభంగా ధనం దక్కితే వెళ్లేవారు. శ్రమ, కష్టం ఉంటే వెళ్ళేవారు కారు. ఇలాంటి వారి కోసం వ్యధాభరితమైన శిక్ష ఉంది.

## 46-60 వాక్యాల అనువాదం

(46) నిజంగానే ఒక వేళ వారికి బయలుదేరాలనే ఉద్దేశం ఉంటే, దాని కొరకు వారు ఏవైనా సన్నాహాలు చేసి ఉండేవారు. అసలు వారు బయలు దేరటం అల్లాహ్‌కు ఎంత మాత్రం ఇష్టం లేదు. అందువల్ల ఆయన వారికి సోమరితనాన్ని కలుగజేసాడు. ఇంకా మీరు రాని వారితో పాటు ఉండిపోండి'' అని ఆదేశించబడింది. (47) వారే గనుక మీతో బయలు దేరి ఉంటే మీకు కీడు తప్ప మరి దేన్ని అధికం చేసే వారు కారు. వారు మీ మధ్య విభేదాల్ని సృష్టించే ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. మీలో చాలా మంది వారి మాటలను శ్రద్ధగా వినేవారున్నారు. దుర్మార్గుల గురించి అల్లాహ్‌కు బాగా తెలుసు. (48) ఇంతకు ముందు కూడా వారు విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేసారు. మిమ్మల్ని ఓడించటానికి, వారు అన్ని రకాల వ్యూహాలను ప్రయోగించారు. చివరికి సత్యం వచ్చేసింది. అల్లాహ్ ఆదేశం బహిర్గతమయింది. వారు అయిష్టత ప్రదర్శించినా సరే. (49) వారిలో ఒకడు ఇలా అంటున్నాడు. ''నాకు అనుమతించండి. నన్ను పరీక్షకు గురి చెయ్యకండి'' వినండి ! వారు పరీక్షకే గురి చేయబడ్డారు. నరకం అవిశ్వాసులను చుట్టు ముట్టి ఉంది. (50) మీకు మేలు కలిగితే వారికి బాధ కలుగుతుంది. మీకు ఆపద వచ్చినప్పుడు వారు ముఖాన్ని త్రిప్పుకొని సంతోషంతో పొంగిపోతూ ఇలా అంటూ మరలిపోతారు. ''మేము ముందే మా వ్యవహారాన్ని చక్కబెట్టుకోవటం మంచిదయింది. (51) వారితో ఇలా అనండి. ''అల్లాహ్ మా కొరకు వ్రాసి ఉంచింది. తప్ప మాకు ఏదీ ఎంతమాత్రం కలుగదు. అల్లాహ్ మాత్రమే మా సంరక్షకుడు. విశ్వాసులు ఆయన్నే నమ్ముకోవాలి. (52) వారితో ఇలా పలకండి. ''మీరు మా విషయంలో దేని గురించి నిరీక్షిస్తున్నారో అది, రెండు మంచి విషయాలు తప్ప మరే ముంది ? మీ విషయంలో మేము నిరీక్షిస్తున్నది.

وَلَوْ اَرَادُوا الْخُرُوْجَ
لَاَعَدُّوْا لَهٗ عُدَّةً وَّلٰكِنْ كَرِهَ اللّٰهُ انْۢبِعَاثَهُمْ
فَثَبَّطَهُمْ وَقِيْلَ اقْعُدُوْا مَعَ الْقٰعِدِيْنَ ۝ لَوْ
خَرَجُوْا فِيْكُمْ مَّا زَادُوْكُمْ اِلَّا خَبَالًا وَّلَا۟اَوْضَعُوْا
خِلٰلَكُمْ يَبْغُوْنَكُمُ الْفِتْنَةَ ۚ وَفِيْكُمْ سَمّٰعُوْنَ
لَهُمْ ۗ وَاللّٰهُ عَلِيْمٌۢ بِالظّٰلِمِيْنَ ۝ لَقَدِ ابْتَغَوُا
الْفِتْنَةَ مِنْ قَبْلُ وَقَلَّبُوْا لَكَ الْاُمُوْرَ حَتّٰى جَآءَ
الْحَقُّ وَظَهَرَ اَمْرُ اللّٰهِ وَهُمْ كٰرِهُوْنَ ۝ وَمِنْهُمْ
مَّنْ يَّقُوْلُ ائْذَنْ لِّيْ وَلَا تَفْتِنِّيْ ۗ اَلَا فِي الْفِتْنَةِ
سَقَطُوْا ۗ وَاِنَّ جَهَنَّمَ لَمُحِيْطَةٌۢ بِالْكٰفِرِيْنَ ۝ اِنْ
تُصِبْكَ حَسَنَةٌ تَسُؤْهُمْ ۚ وَاِنْ تُصِبْكَ مُصِيْبَةٌ
يَّقُوْلُوْا قَدْ اَخَذْنَآ اَمْرَنَا مِنْ قَبْلُ وَيَتَوَلَّوْا
وَّهُمْ فَرِحُوْنَ ۝ قُلْ لَّنْ يُّصِيْبَنَآ اِلَّا مَا كَتَبَ
اللّٰهُ لَنَا ۚ هُوَ مَوْلٰىنَا ۚ وَعَلَى اللّٰهِ فَلْيَتَوَكَّلِ
الْمُؤْمِنُوْنَ ۝ قُلْ هَلْ تَرَبَّصُوْنَ بِنَآ اِلَّآ اِحْدَى
الْحُسْنَيَيْنِ ۗ وَنَحْنُ نَتَرَبَّصُ بِكُمْ اَنْ يُّصِيْبَكُمُ اللّٰهُ
بِعَذَابٍ مِّنْ عِنْدِهٖٓ اَوْ بِاَيْدِيْنَا ۖ فَتَرَبَّصُوْٓا
اِنَّا مَعَكُمْ مُّتَرَبِّصُوْنَ ۝ قُلْ اَنْفِقُوْا طَوْعًا اَوْ
كَرْهًا لَّنْ يُّتَقَبَّلَ مِنْكُمْ ۗ اِنَّكُمْ كُنْتُمْ قَوْمًا
فٰسِقِيْنَ ۝ وَمَا مَنَعَهُمْ اَنْ تُقْبَلَ مِنْهُمْ نَفَقٰتُهُمْ
اِلَّآ اَنَّهُمْ كَفَرُوْا بِاللّٰهِ وَبِرَسُوْلِهٖ وَلَا يَاْتُوْنَ
الصَّلٰوةَ اِلَّا وَهُمْ كُسَالٰى وَلَا يُنْفِقُوْنَ اِلَّا وَهُمْ
كٰرِهُوْنَ ۝ فَلَا تُعْجِبْكَ اَمْوَالُهُمْ وَلَآ اَوْلَادُهُمْ ۗ
اِنَّمَا يُرِيْدُ اللّٰهُ لِيُعَذِّبَهُمْ بِهَا فِي الْحَيٰوةِ الدُّنْيَا
وَتَزْهَقَ اَنْفُسُهُمْ وَهُمْ كٰفِرُوْنَ ۝ وَيَحْلِفُوْنَ
بِاللّٰهِ اِنَّهُمْ لَمِنْكُمْ ۗ وَمَا هُمْ مِّنْكُمْ وَلٰكِنَّهُمْ
قَوْمٌ يَّفْرَقُوْنَ ۝

لَوْ يَجِدُونَ مَلْجَأً أَوْ مَغَارَاتٍ
أَوْ مُدَّخَلًا لَّوَلَّوْا إِلَيْهِ وَهُمْ يَجْمَحُونَ ۝ وَمِنْهُم
مَّن يَلْمِزُكَ فِي الصَّدَقَاتِ ۚ فَإِنْ أُعْطُوا مِنْهَا
رَضُوا وَإِن لَّمْ يُعْطَوْا مِنْهَا إِذَا هُمْ يَسْخَطُونَ ۝
وَلَوْ أَنَّهُمْ رَضُوا مَا آتَاهُمُ اللَّهُ وَرَسُولُهُ
وَقَالُوا حَسْبُنَا اللَّهُ سَيُؤْتِينَا اللَّهُ مِن فَضْلِهِ
وَرَسُولُهُ إِنَّا إِلَى اللَّهِ رَاغِبُونَ ۝ إِنَّمَا
الصَّدَقَاتُ لِلْفُقَرَاءِ وَالْمَسَاكِينِ وَالْعَامِلِينَ عَلَيْهَا
وَالْمُؤَلَّفَةِ قُلُوبُهُمْ وَفِي الرِّقَابِ وَالْغَارِمِينَ وَ
فِي سَبِيلِ اللَّهِ وَابْنِ السَّبِيلِ ۖ فَرِيضَةً مِّنَ
اللَّهِ ۗ وَاللَّهُ عَلِيمٌ حَكِيمٌ ۝

ఏమిటంటే, అల్లాహ్ స్వయంగా మిమ్మల్ని శిక్షిస్తాడు లేదా మా చేతుల ద్వారా శిక్షిస్తాడా అనేది. ఇక మీరు కూడా నిరీక్షించండి. మీతో పాటు మేము కూడా నిరీక్షిస్తాము. (53) వారితో ఇలా అనండి. ''మీరు మీ సంపదలను సంతోషంగా ఖర్చుచేసినా లేదా దుఃఖంతో ఖర్చు చేసినా ఎట్టి పరిస్థితిల్లోనూ స్వీకరించబడకపోవటానికి అసలు కారణం వారు అల్లాహ్‌నూ ఆయన ప్రవక్తనూ తిరస్కరించారు. నమాజును సోమరితనంతో పాటిస్తారు. అల్లాహ్ మార్గంలో దుఃఖంతో ఖర్చు చేస్తారు. (55) వారి సంపదలనూ, వారి సంతానాన్ని చూసి మోసపోవద్దు. అల్లాహ్ మాత్రం వీటి ద్వారా వారిని ప్రాపంచిక జీవితంలో శిక్షించాలనీ, వారు ప్రాణత్యాగం చేసినా తిరస్కార స్థితిలోనే చెయ్యాలని కోరుతున్నాడు. (56) వారు అల్లాహ్ పై మాటి మాటికీ ప్రమాణం చేసి మేము మీ వారమే అని అంటారు. వాస్తవం ఏమిటంటే వారు ఎంత మాత్రం మీ వారు కాదు. అసలు వారు భయపడుతున్నారు.

(57) ఒక వేళ వారికి ఏదైనా ఆశ్రయం గాని గుహగానీ, తలదాచుకునే చోటుగానీ దొరికితే వెంటనే పరిగెత్తి అందులో దాక్కుంటారు. (58) వారిలో కొందరు జకాత్ నిధుల విషయంలో నీ పట్ల ఆరోపణలు చేస్తారు. ఒక వేళ ఈ నిధుల నుండి వారికి ఏదైనా ఇస్తే సంతోషిస్తారు. ఇవ్వకపోతే ఆగ్రహిస్తారు. (59) అల్లాహ్, ఆయన ప్రవక్త, వారికి ఇచ్చిన దానితో తృప్తిపడి ఇలా అని ఉంటే ఎంత బాగుండేది. ''అల్లాహ్ మాకు చాలు. ఆయన తన అనుగ్రహంతో మాకు ఇంకా చాలా ఇస్తాడు. ఆయన ప్రవక్త కూడా మా పై దయ చూపుతాడు. మా దృష్టి అల్లాహ్ వైపు మాత్రమే ఉంది. (60) ఈ జకాత్ నిధులు కేవలం నిరుపేదలకు, అక్కరగలవారికి జకాత్ సేవకులకు, ఇంకా ప్రోత్సాహకాలు గా ఇవ్వటానికి, బానిసల విముక్తికి, రుణగ్రస్తుల సహాయానికీ, దైవ మార్గంలో, బాటసారుల ఆతిథ్యానికి వినియోగించుట కొరకు, ఇవి అల్లాహ్ తరపు నుండి నిర్ణయించబడిన నిధులు, అల్లాహ్ అన్నీ తెలిసిన వాడు. వివేకవంతుడూను.

---

వెనుకటి వాక్యాల్లో కపటాకారులు అనేక కారణాలు చూపించి యుద్ధంలో పాల్గొనేవారు కారని ప్రస్తావించబడింది కపటాకారుల నెపములను కారణాలను స్వీకరించవద్దని హెచ్చరించబడింది. ఎందుకంటే సత్యమైన విశ్వాసికారణాలు చూపించి యుద్ధానికి దూరం కాడు. యుద్ధంలో పాల్గొవటానికే అధిక ప్రాధాన్యతనిస్తాడు. కపటాకారి కారణాలు చూపి యుద్ధానికి దూరంగా ఉంటాడు. ఇప్పుడు ఈ వాక్యాల్లో కపటాకారులు మీ వెంట రాకపోవటమే మంచిదని, ఒకవేళ మీ వెంట యుద్ధానికి వస్తే ముస్లిములను విభేదాలకు ఉపద్రవాలకు గురి చేసే వారని అల్లాహ్ ముస్లిములను ఓదార్చటం జరిగింది.

**47-48 వాక్యాల వ్యాఖ్యానం :** ఈ వాక్యాల్లో తమరు మదీనా వచ్చినప్పటినుంచి ఈ కపటాకారులు మీకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారు. ఇంకా మీ వ్యవహారాలను పాడు చేయటానికి ప్రయత్నిస్తున్నారు. చివరకు బద్ర్ యుద్ధంలో అల్లాహ్ మీకు విజయం ప్రసాదించాడు. అయితే ఇది కపటాకారులకు ఎంత మాత్రం ఇష్టం లేదు. ఇదే విధంగా ఉహుద్ యుద్ధ సందర్భంలో కూడా ఈ కపటాకారులు దారి మధ్యలోనే తిరిగి వచ్చి అనేక సమస్యలు సృష్టించారు. ఆ తరువాత కూడా అనేక విధాలుగా ఆటంకాలు కల్పించారు. చివరికి మక్కాను జయించడం జరిగింది. చాలా మంది అరబ్బులు ఇస్లాం స్వీకరించారు. (అహ్సనుల్ బయాన్)

**49 వ వాక్యం వ్యాఖ్యానం :** ''నన్ను ఉపద్రవాలకు గురి చేయకు'' అంటే నన్ను అనుమతించకపోతే, అనుమతి లేకుండా ఆగితే మహా పాపమౌతుంది. అంటే నన్ను పాపాలకు గురి చేయకు. (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్) అనుమతి కోసం దురుసుగా ప్రవర్తించడంకంటే ప్రవక్త (స) తో పాటు వెళ్ళని వానికంటే మరే ఉపద్రవం ఉందని అల్లాహ్ శెలవియ్యడం జరిగింది. వివరాలకు ''తైసీరుర్రహ్మాన్'' చూడండి.

**52 వ వాక్యం వ్యాఖ్యానం :** మాకు రెండిట్లో ఏదో ఒక లాభం కలుగుతుంది. విజయం సాధించి శత్రువును ఓడిస్తాం లేదా వీర మరణము లభిస్తుంది. ఈ రెండూ మాకు శుభాలే.

**58-59 వాక్యాల వ్యాఖ్యానం :-** బుఖారీ, ముస్లిమ్‌లలో అబూసయీద్ ఖుద్రీ ఇలా ఉల్లేఖిస్తున్నారు.'' ప్రవక్త (స) యుద్ధ ధనాన్ని పంచి పెడుతున్నప్పుడు మేము అతని వద్ద ఉన్నాం. బనీ తమీమ్‌కి చెందిన ఒక వ్యక్తి వచ్చి ఓ ప్రవక్తా ! న్యాయంగా వ్యవహరించండి, అని అన్నాడు. అప్పుడు ప్రవక్త (స) నాశనంగాను నేను న్యాయంగా వ్యవహరించకపోతే మరెవరు వ్యవహరిస్తారు ?'' అని సమాధానం ఇచ్చారు. ఆ వెంటనే ఈ వాక్యం అవతరించింది.' వారు భూలోక కాంక్ష మరియు కపటత్వం ఫలితంగానే ఈ విధంగా ఆలోచిస్తున్నారు. ఒక వేళ అతను సత్యమైన విశ్వాసే అయితే ప్రవక్త (స) పంపకం పై సంతోషపడేవాడు. ఇంకా అల్లాహ్ యే మాకు చాలు అని అనేవాడు. మరియు అల్లాహ్ తన కృప వలన ఇంకా అధికంగా ప్రసాదించేవాడు. '' అని అల్లాహ్ శెలవిచ్చాడు. (తైసీరుర్రహ్మాన్)

---

**61-74 వాక్యాల అనువాదం :**

(61) వారిలో కొందరు ప్రవక్తను నొప్పించే వారున్నారు. '' చెప్పుడు మాటలు వినేవాడు'' అని అంటారు. ఇలా అనండి. '' ఆయన మీ మేలు కొరకే అలా చేసాడు. అల్లాహ్‌ను విశ్వసిస్తాడు. విశ్వసించిన వారిని నమ్ముతాడు. మీలో విశ్వాసుల కొరకు కారుణ్యమూర్తి. అల్లాహ్ ప్రవక్తను నొప్పించే వారికి వ్యధాభరితమైన శిక్ష పడుతుంది. (62) వారు మిమ్మల్ని సంతోష పరచుటకు మీ ముందు ప్రమాణాలు చేస్తారు. వాస్తవంగా వారు విశ్వాసులే

وَمِنْهُمُ الَّذِيْنَ
يُؤْذُوْنَ النَّبِيَّ وَيَقُوْلُوْنَ هُوَ اُذُنٌ ۚ قُلْ اُذُنُ
خَيْرٍ لَّكُمْ يُؤْمِنُ بِاللّٰهِ وَيُؤْمِنُ لِلْمُؤْمِنِيْنَ
وَرَحْمَةٌ لِّلَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ ۚ وَالَّذِيْنَ
يُؤْذُوْنَ رَسُوْلَ اللّٰهِ لَهُمْ عَذَابٌ اَلِيْمٌ ۝
يَحْلِفُوْنَ بِاللّٰهِ لَكُمْ لِيُرْضُوْكُمْ ۚ وَاللّٰهُ وَرَسُوْلُهٗ
اَحَقُّ اَنْ يُّرْضُوْهُ اِنْ كَانُوْا مُؤْمِنِيْنَ ۝ اَلَمْ
يَعْلَمُوْا اَنَّهٗ مَنْ يُّحَادِدِ اللّٰهَ وَرَسُوْلَهٗ فَاَنَّ

అయితే అల్లాహ్‌నూ, ఆయన ప్రవక్తనూ, సంతోషపెట్టటానికేవారు ప్రాథాన్యత నివ్వాలి. (63) అల్లాహ్‌నూ, ఆయన ప్రవక్తనూ ఎదుర్కొనేవాడి కొరకు నరకాగ్ని ఉందనీ, అందులో కలకాలం ఉంటాడని, వారికి తెలియదా? ఇది ఒక ఘోరమైన అవమానం. (64) వారి హృదయాలలో ఉన్న రహస్యాలను బహిర్గతం చేసే సూరా ఏదైనా ముస్లిములపై అవతరిస్తుందేమోనని ఈ కపటులు భయపడుతున్నారు. ప్రవక్తా! వారితో ఇలా అనండి.'' ఎగతాళి చెయ్యండి మీరు భయపడుతూ ఉన్న ఆ విషయాన్నే అల్లాహ్ బహిర్గతం చేయబోతున్నాడు. (65) ఒక వేళ నీవు వారిని ఏ విషయం గురించి అని ప్రశ్నిస్తే, మేము సరదాగా హాస్యంగా మాట్లాడుకుంటున్నాము అని వెంటనే సమాధానమిస్తారు. ఇలా అను. '' అల్లాహ్ తో ఆయన ఆయతులతో, ఆయన ప్రవక్త తోనా మీ వేళా కోళం (66) ఇక సాకులు చెప్పకండి. మీరు విశ్వసించిన తర్వాత అవిశ్వాసానికి పాల్పడ్డారు. ఒకవేళ మేము మీలో ఒక వర్గాన్ని క్షమించినా, ఇంకో వర్గాన్ని మాత్రం తప్పకుండా శిక్షిస్తాము. ఎందుకంటే వారు నేరస్తులు. (67) కపట పురుషులూ, కపట స్త్రీలూ అందరూ ఒకే కోవకు చెందినవారు. వీరు చెడును ఆజ్ఞాపిస్తారు. మంచిని వారిస్తారు. ఇంకా తమ చేతులను మంచి నుండి ఆపుతారు. వారు అల్లాహ్‌ను మరచిపోయారు. కనుక అల్లాహ్ కూడా వారిని మరచిపోయాడు. నిస్సందేహంగా ఈ కపటులే ద్రోహులు. ( 68) కపటులైన పురుషులకూ, స్త్రీలకూ, అవిశ్వాసులకూ అల్లాహ్ నరకాగ్ని వాగ్దానం చేసాడు. వారు కలకాలం అందులో ఉంటారు. అదే వారికి సరైనది. వారిపై అల్లాహ్ శాపం పడింది. వారికి శాశ్వతమైన శిక్ష కలదు. (69) వీరు కూడా వీరి పూర్వీకుల వంటి వారే. వారు మీ కంటే మహా బలవంతులు అధికసంపద, అధిక సంతానం కలిగి ఉండేవారు. వారు తమ వంతు సుఖాలను అనుభవించారు. మీరు కూడా మీ వంతు

لَهُ نَارَ جَهَنَّمَ خَالِدًا فِيهَا ۚ ذَٰلِكَ الْخِزْيُ
الْعَظِيمُ ۝ يَحْذَرُ الْمُنَافِقُونَ أَن تُنَزَّلَ عَلَيْهِمْ
سُورَةٌ تُنَبِّئُهُم بِمَا فِي قُلُوبِهِمْ ۚ قُلِ اسْتَهْزِئُوا
إِنَّ اللَّهَ مُخْرِجٌ مَّا تَحْذَرُونَ ۝ وَلَئِن سَأَلْتَهُمْ
لَيَقُولُنَّ إِنَّمَا كُنَّا نَخُوضُ وَنَلْعَبُ ۚ قُلْ أَبِاللَّهِ
وَآيَاتِهِ وَرَسُولِهِ كُنتُمْ تَسْتَهْزِئُونَ ۝ لَا
تَعْتَذِرُوا قَدْ كَفَرْتُم بَعْدَ إِيمَانِكُمْ ۚ إِن نَّعْفُ
عَن طَائِفَةٍ مِّنكُمْ نُعَذِّبْ طَائِفَةً بِأَنَّهُمْ
كَانُوا مُجْرِمِينَ ۝ الْمُنَافِقُونَ وَالْمُنَافِقَاتُ بَعْضُهُم
مِّن بَعْضٍ ۚ يَأْمُرُونَ بِالْمُنكَرِ وَيَنْهَوْنَ
عَنِ الْمَعْرُوفِ وَيَقْبِضُونَ أَيْدِيَهُمْ ۚ نَسُوا اللَّهَ
فَنَسِيَهُمْ ۗ إِنَّ الْمُنَافِقِينَ هُمُ الْفَاسِقُونَ ۝ وَعَدَ
اللَّهُ الْمُنَافِقِينَ وَالْمُنَافِقَاتِ وَالْكُفَّارَ نَارَ
جَهَنَّمَ خَالِدِينَ فِيهَا ۚ هِيَ حَسْبُهُمْ ۚ وَلَعَنَهُمُ
اللَّهُ ۖ وَلَهُمْ عَذَابٌ مُّقِيمٌ ۝ كَالَّذِينَ مِن
قَبْلِكُمْ كَانُوا أَشَدَّ مِنكُمْ قُوَّةً وَأَكْثَرَ أَمْوَالًا وَ
أَوْلَادًا فَاسْتَمْتَعُوا بِخَلَاقِهِمْ فَاسْتَمْتَعْتُم بِخَلَاقِكُمْ
كَمَا اسْتَمْتَعَ الَّذِينَ مِن قَبْلِكُم بِخَلَاقِهِمْ
وَخُضْتُمْ كَالَّذِي خَاضُوا ۚ أُولَٰئِكَ حَبِطَتْ
أَعْمَالُهُمْ فِي الدُّنْيَا وَالْآخِرَةِ ۖ وَأُولَٰئِكَ هُمُ
الْخَاسِرُونَ ۝ أَلَمْ يَأْتِهِمْ نَبَأُ الَّذِينَ مِن قَبْلِهِمْ
قَوْمِ نُوحٍ وَعَادٍ وَثَمُودَ ۙ وَقَوْمِ إِبْرَاهِيمَ
وَأَصْحَابِ مَدْيَنَ وَالْمُؤْتَفِكَاتِ ۚ أَتَتْهُمْ رُسُلُهُم
بِالْبَيِّنَاتِ ۖ فَمَا كَانَ اللَّهُ لِيَظْلِمَهُمْ وَلَٰكِن كَانُوا
أَنفُسَهُمْ يَظْلِمُونَ ۝ وَالْمُؤْمِنُونَ وَالْمُؤْمِنَاتُ
بَعْضُهُمْ أَوْلِيَاءُ بَعْضٍ ۚ يَأْمُرُونَ بِالْمَعْرُوفِ

وَيَنْهَوْنَ عَنِ الْمُنْكَرِ وَيُقِيمُونَ الصَّلٰوةَ وَ
يُؤْتُونَ الزَّكٰوةَ وَيُطِيعُونَ اللّٰهَ وَرَسُولَهٗ ۚ
أُولٰٓئِكَ سَيَرْحَمُهُمُ اللّٰهُ ۗ إِنَّ اللّٰهَ عَزِيزٌ
حَكِيمٌ ۝ وَعَدَ اللّٰهُ الْمُؤْمِنِينَ وَالْمُؤْمِنٰتِ جَنّٰتٍ
تَجْرِي مِنْ تَحْتِهَا الْأَنْهٰرُ خٰلِدِينَ فِيهَا
وَمَسٰكِنَ طَيِّبَةً فِي جَنّٰتِ عَدْنٍ ۚ وَرِضْوٰنٌ
مِّنَ اللّٰهِ أَكْبَرُ ۚ ذٰلِكَ هُوَ الْفَوْزُ الْعَظِيمُ ۝
يٰٓأَيُّهَا النَّبِيُّ جٰهِدِ الْكُفَّارَ وَالْمُنٰفِقِينَ
وَاغْلُظْ عَلَيْهِمْ ۚ وَمَأْوٰىهُمْ جَهَنَّمُ ۖ وَبِئْسَ
الْمَصِيرُ ۝ يَحْلِفُونَ بِاللّٰهِ مَا قَالُوا ۚ وَلَقَدْ
قَالُوا كَلِمَةَ الْكُفْرِ وَكَفَرُوا بَعْدَ إِسْلٰمِهِمْ وَ
هَمُّوا بِمَا لَمْ يَنَالُوا ۚ وَمَا نَقَمُوٓا إِلَّآ أَنْ أَغْنٰىهُمُ
اللّٰهُ وَرَسُولُهٗ مِنْ فَضْلِهٖ ۚ فَإِنْ يَتُوبُوا يَكُ
خَيْرًا لَّهُمْ ۖ وَإِنْ يَتَوَلَّوْا يُعَذِّبْهُمُ اللّٰهُ
عَذَابًا أَلِيمًا فِي الدُّنْيَا وَالْاٰخِرَةِ ۚ وَمَا لَهُمْ
فِي الْأَرْضِ مِنْ وَّلِيٍّ وَّلَا نَصِيرٍ ۝

సుఖాలను వారు అనుభవించినట్లే అనుభవించారు. ఇంకా వారు పాల్పడినట్లే వాదోపవాదాలకు మీరూ పాల్పడ్డారు. వారు చేసిన వన్నీ ఇహపరలోకాల్లో వ్యర్థమయ్యాయి. వీరే నష్టానికి గురి అయ్యేవారు. (70) వీరికి తమ పూర్వీకుల గాథ అందలేదా ? నూహ్ జాతి ప్రజలు, ఆద్, సమూద్ జాతి, ప్రజలు, ఇబ్రాహీమ్ జాతి ప్రజలు మద్‌యన్ ప్రజలు, తలక్రిందులు చేయబడిన పట్టణాలు ? వారి ప్రవక్తలు వారి వద్దకు స్పష్టమైన సూచనలను తీసుకువచ్చారు. అయితే అల్లాహ్ వారికి అన్యాయం చేయలేదు. వారే తమకు తాము అన్యాయం చేసుకున్నారు. (71) విశ్వాసులైన పురుషులూ, స్త్రీలూ వీరందరూ పరస్పరం సహచరులు. వీరు మంచిని ఆజ్ఞాపిస్తారు. చెడును నిరోధిస్తారు. నమాజును స్థాపిస్తారు, జకాత్‌ను చెల్లిస్తారు, అల్లాహ్ పట్ల ఆయన ప్రవక్త పట్ల విధేయత చూపుతారు. వీరికే అల్లాహ్ తన కారుణ్యాన్ని ప్రసాదిస్తాడు. నిస్సందేహంగా అల్లాహ్ అందరికంటే మహా శక్తిమంతుడు, వివేకవంతుడూను. (72) విశ్వాసులైన పురుషులకూ, స్త్రీలకూ క్రింద కాలువలు ప్రవహించే తోటలను ప్రసాదిస్తానని అల్లాహ్ వాగ్దానం చేసాడు. వారు వాటిలో శాశ్వతంగా ఉంటారు. నిత్యం కళకళలాడే ఉద్యానవనాలలో పరిశుద్ధమైన నివాసాలు ఉంటాయి. ఇంకా అన్నింటికీ మించిన అల్లాహ్ ప్రసన్నత వారికి లభిస్తుంది. ఇదే గొప్ప సాఫల్యం. (73) ఓ ప్రవక్తా ! అవిశ్వాసులతో కపటులతో పోరాడు. వారితో కఠినంగా వ్యవహరించు. వారి నివాస స్థలం నరకమే. అది మహా చెడ్డ నివాస స్థలం. (74) మేము అలా అనలేదని వారు అల్లాహ్ పై ప్రమాణం చేసి అంటారు. వాస్తవానికి వారు పలికింది. అవిశ్వాసపు పలుకు. వారు ఇస్లామ్ స్వీకరించిన తరువాత అవిశ్వాసానికి పాల్పడ్డారు. వారు అనుకున్నదాన్ని పొందలేకపోయారు. అల్లాహ్ ఆయన ప్రవక్తా తమ అనుగ్రహంతో వారిని సంపన్నులుగా చేసారనే వారు ఆగ్రహిస్తున్నారు. ఒక వేళ వారు తమ వైఖరి మానుకుంటే అది వారికే మంచిది. ఒక వేళ మానుకోకపోతే అల్లాహ్ వారికి ఉభయ లోకాల్లోనూ అత్యంత కఠినంగా శిక్షిస్తాడు. భూమిలో వారిని సమర్థించేవాడూ వారికి సహాయం చేసేవాడూ ఎవడూ ఉండడు.

**వాక్యాల సంబంధం :** వెనుకటి వాక్యాల్లో కపటుల దురాలోచనలు, కుట్రలు, అల్లర్లు ప్రస్తావించబడ్డాయి. ఇప్పుడు ఈ వాక్యాల్లో వారి ఇతర చెడుగుణాలు ప్రస్తావించబడుతున్నాయి. ఉదా :- ప్రవక్త (స) గురించి ''అతను మా గురించి ఎవరు ఏది చెప్పినా వింటారు.'' అని అనేవారు.

ఇంకా అల్లాహ్ వాక్యాల పట్ల అవహాస్యం చేసేవారు. అసత్యవాదనలు సంధించేవారు. అల్లాహ్ విశ్వాసుల, కపటుల గుణాలను ప్రస్తావించి విశ్వాసులు ఎలా ఉంటారు. కపటులు ఎలా ఉంటారు అని వివరంగా తెలియపర్చాడు. విశ్వాసులు పరస్పరం సానుభూతి కలిగి ఉంటారు. మంచి ఆదేశిస్తారు. చెడును నివారిస్తారు. నమాజును స్థాపిస్తారు. జకాత్ చెల్లిస్తారు. అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయులై ఉంటారు. కాని కపటులు ఇలా ఉండారు.

**61-74 వాక్యాల వ్యాఖ్యానం :** 61 వ వాక్యంలో కపటుల గురించి ప్రస్తావించబడింది. ప్రవక్త (స) కి వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ ముహమ్మద్ (స) వత్తి అమాయకుడని ముందు చూపులేని వ్యక్తని ప్రతి ఒక్కరి మాట నమ్ముతారని ప్రచారం చేయసాగారు. మేము అతని ముందు ప్రమాణం చేస్తే మా మాటను కూడా నమ్మేస్తారు. అప్పుడు అల్లాహ్ వారి మాటలను ఖండిస్తూ ఇలా అన్నాడు. ప్రవక్త (స) ముస్లిముకు లాభం చేకూర్చే విషయాలను మాత్రమే వింటారు. ఎందుకంటే అతను (స) సున్నిత మనస్కులు. అల్లాహ్‌ను విశ్వసిస్తారు. విశ్వాసులకు సత్యవంతులకు లాభం చేకూర్చే విషయాలను మాత్రమే నమ్మేవారు. ఆ తరువాత ఎవరు తమ ప్రగల్భాల ద్వారా ప్రవక్త (స) ను హింసిస్తారో వారికి వ్యధాభరితమైన శిక్ష ఉందని ఆదేశించాడు.

65 వ వాక్యంలో కపటులు అల్లాహ్ వాక్యాల పట్ల ముస్లిముల పట్ల హాస్యంగా ప్రవర్తించేవారు చివరికి ప్రవక్త (స) గురించి కూడా అసభ్యంగా ప్రవర్తించేవారు. ఈ విషయం ముస్లిములకు ఇంకా ప్రవక్త (స) కు తెలిసిపోయేది. కాని వారిని ప్రశ్నించినపుడు మేము పరస్పరం హస్యాలాడుకుంటున్నామని అనేవారు. హాస్యానికి మీకు అల్లాహ్, ఆయన వాక్యాలు, అతని ప్రవక్త మాత్రమే దొరికారా ? అని ప్రశ్నించడం జరిగింది. పరస్పరం హాస్యమే ఉద్దేశం అయితే అల్లాహ్, ఆయన వాక్యాలు, ఆయన ప్రవక్త గురించి చర్చించటం దేనికి. ఇవన్నీ మీ నీచ చేష్టల మరియు కపటత్వం మరియు మా వాక్యాల మా ప్రవక్త వ్యతిరేకత ఫలితమే.

66 వ వాక్యంలో మీరు విశ్వాసం ప్రదర్శిస్తున్నారని, అల్లాహ్, ఆయన ప్రవక్త గురించి అవహాస్యం తరువాత మీ విశ్వాసానికీ ఎలాంటి స్థానమూ లేదని, దాని వల్ల బహిరంగంగా మీరు ముస్లిములుగా పరిగణింపబడేవారని ఇప్పుడు దానిక్కూడా ఎలాంటి అవకాశం లేదని హెచ్చరించబడింది.

అంటే తాము చేసిన తప్పును తెలుసుకున్నవారు. పశ్చాత్తాపం చెందినవారు. ఇస్లాం స్వీకరించినవారు. ఇంకా వారిలో కొందరు పశ్చాత్తాప భాగ్యం పొందనివారు. అవిశ్వాసం, కపటత్వం పై స్థిరంగా ఉన్నవారు. వీరిని నేరస్థులుగా పరిగణించి వారి శిక్ష గురించి పేర్కొనబడింది.

67 వ వాక్యంలో స్త్రీలయినా పురుషులయినా కపటకారులందరినీ ఖండించడం జరిగింది. అవిశ్వాసంలో కపటత్వంలో వీరందరూ సమానులే. వీరి గుణాలు విశ్వాసుల గుణాలకు వ్యతిరేకంగా ఉంటాయి. వీరు చెడును ఆదేశిస్తారు. మంచిని వారిస్తారు. సానుభూతి, జిహాద్ ఇంకా తదితర సత్కార్యాల్లో ఖర్చు చేయరు. ఇంకా వీరు దైవధ్యానం నుండి కూడా దూరంగా ఉంటారు. ఈ కారణంగానే అల్లాహ్ కూడా వారిని మరచిపోయాడు. తన కారుణ్యానికి దూరం చేసాడు. (తైసీరుర్రహ్మాన్).

70 వ వాక్యంలో ప్రవక్తలను తిరస్కరించే కపటులను మీలాంటి మీ పూర్వీకులను గుణపాఠం నేర్చుకునే ఉద్దేశంతో చూడండని బోధించబడింది. వారు కూడా ప్రవక్తలను తిరస్కరించారు. నూహ్‌జాతిని చూడండి వారు తిరస్కరించినందుకు వారి పర్యవసానం ఏమైందో ఒక సామాన్య తుఫాన్ వచ్చింది. అందులో భూమి పై ఉన్న ప్రాణులన్నీ కొట్టుకుపోయాయి. కాని నూహ్ తో పాటు అతని ఓడలో ఉన్నవారందరూ రక్షించబడ్డారు. ఆద్‌జాతిపై భయంకర సుడిగాలి వచ్చింది. దాని వల్ల అందరూ నాశనమయ్యారు. సమూద్ జాతిని ఒక భయంకరమైన కేక ద్వారా నాశనం చేయడం జరిగింది. ఇంకా నమ్రూద్ ఇబ్రాహీమ్ (అ) ని తిరస్కరించినపుడు అల్లాహ్ అగోచరంగా సహాయం చేసాడు. అద్భుతమైన మహిమలను ప్రసాదించాడు. ఇంకా నమ్రూద్‌ని నాశనం చేసాడు. ఇంకా మద్‌యన్ వారు భయంకర ప్రకంపనల ద్వారా ఇంకా మేఘాలవారు పగటి శిక్ష ద్వారా నాశనమయ్యారు. లూతు జాతి పట్టణాలు తిరగవేయబడ్డాయి.

మోతఫికాత్ అంటే లూత్ జాతి అని అర్థం. ఈ జాతి లూత్ (అ) ని తిరస్కరించింది, ఇంకా అశ్లీల, అసభ్య కార్యాలకు పాల్పడింది. అంతకుముందు ఎవరూ ఇలాంటి పాపకార్యాలకు పాల్పడలేదు. అప్పుడు అల్లాహ్ వారిని నాశనం చేసాడు. ఇంకా ఇలా ఆదేశించాడు. ''ఈ జాతుల వద్దకు వారి ప్రవక్తలు స్పష్టమైన ఆధారాలు, సూచనలు తీసుకుని వచ్చారు. కాని వారు అతన్ని వాటిని తిరస్కరించారు. చివరకు అల్లాహ్ వారిని శిక్షించాడు. వారిని శిక్షించి అల్లాహ్ వారిని హింసించలేదు. ఎందుకంటే శిక్షకు ముందు తన బాధ్యతను అన్ని విధాలా నిర్వర్తిస్తూ ప్రవక్తను పంపాడు. గ్రంథాన్ని అవతరింపజేసాడు. వారి అనుమానాలను తీర్చాడు. వారు చేసిన పాపాలకు ఫలితంగా తమ్ముతాము శిక్షకు అర్హులుగా చేసుకున్నారు. అల్లాహ్ ఎవరినీ హింసించడు. కాని మానవుడు పాపాలు చేసి తమను తాను శిక్షకు గురి చేసుకుంటాడు.

71 వ వాక్యంలో ముస్లిముల సద్గుణాల గురించి చర్చించడం జరిగింది. మొదటి గుణం వార పరస్పరం మిత్రులు. సహాయకులు సానుభూతి పరులు. ఒక హదీసులో ఈ విధంగా ఉంది.

విశ్వాసులు పరస్పరం గోడవంటి వారు. ఒక ఇటుక ఇంకో ఇటుకకు ధృఢత్వాన్ని ఇస్తుంది. ఇంకో హదీసులో ఇలా ఉంది. విశ్వాసులంతా ఒకే శరీరం వంటి వారు. ఒక భాగం ప్రమాదానికి గురైతే శరీరమంతా అనారోగ్యానికి గురవుతుంది. విశ్వాసుల రెండో గుణం ఏమిటంటే వారు మంచిని ఆదేశిస్తారు. మరియు చెడును నివారిస్తారు. నమాజును స్థాపిస్తారు. జకాతు చెల్లిస్తారు. అన్నీ వ్యవహారాల్లోనూ అల్లాహ్ ఆయన ప్రవక్తకు విధేయులై ఉంటారు. అల్లాహ్ ఇలాంటి వారి కొరకు గొప్ప బహుమానం గురించి వాగ్దానం చేసాడు. ఒక హదీసులో ఇలా ఉంది. స్వర్గవాసులకు స్వర్గ అనుగ్రహాలన్నిటిలో గొప్ప అనుగ్రహం అయిన దైవ ప్రీతి లభిస్తుంది.

(బుఖారీ, ముస్లిమ్)

73 వ వాక్యంలో అవిశ్వాసులతో, కపటాకారులతో యుద్ధం చేయమని ఆదేశించబడింది. అయితే అవిశ్వాసులతో యుద్ధం చేయడం చాలా సులువు. కాని కపటాకారులు కలిమాను పఠించి ముస్లిముల్లో కలిసి ఉంటారు. వీరితో తలపడ్డం అంత సులువైన పని కాదు. అందువల్ల వీరు నేరాలు చేసినప్పుడల్లా ఇస్లామీయ శిక్షను విధించడమే సరైన మార్గం ఈ వాక్యం తబూక్ యుద్ధానంతరం అవతరించింది. ప్రవక్త (స) సున్నిత స్వభావులవటం చేత ఒక్కోసారి సందర్భాన్ని బట్టి సున్నితంగా ప్రవర్తించేవారు. కాని తబూక్ యుద్ధానంతరం ఇస్లామీయ రాజ్య స్థాపన జరిగిన తరువాత వారితో కఠినంగా ప్రవర్తించమని ఆదేశించబడింది.

74 వ వాక్యంలో అవిశ్వాసవచనం అని ఉంది. వాస్తవంగా ఇలాంటి అవిశ్వాస వచనాలు కపటులు ఎన్నో పలికారు. వివరాలకు (7-8-63) చూడండి.

జైద్‌బిన్ అర్ఖమ్ ఇలా ఉల్లేఖిస్తున్నారు.'' తబూక్‌యుద్ధంలో నేను అబ్దుల్లాహ్ బిన్ ఉబయ్ ని ఇలా అంటూ ఉండగా విన్నాను. ''ఓ అన్‌సారులారా! ప్రవక్త వద్ద ఉన్న ముహాజిర్లకు ఖర్చుకు ఏమీ ఇవ్వకండి వారంతట వారు ప్రవక్తను వదలి అటూ ఇటూ పోతారు.

ఇంకా మనం యుద్ధానంతరం మదీనా చేరితే గౌరవనీయులు అంటే ఆయన నీచులు అంటే మిమ్మల్ని గెంటి వేస్తారు. నేను ఈ విషయాన్ని మా చిన్నాన్న లేక ఉమర్ (ర) తో చెప్పాను. వారు ఈ విషయాన్ని ప్రవక్త (స) కి తెలియజేసారు. అప్పుడు ప్రవక్త (స) అబ్దుల్లాబిన్ ఉబయ్‌ని అతని అనుచరులను పిలిపించారు. అలా అనలేదని వారు ప్రమాణాలు చేయసాగారు. అప్పుడు ప్రవక్త (స) నన్ను అబద్ధం పలికిన వాడుగా, వాడిని సత్యం పలికిన వాడిగా భావించారు. నేను చాలా విచారించాను. నేను ఇంట్లో కూర్చున్నాను. మా చిన్నాన్న నన్ను ఎంత పని చేసావు. ప్రవక్త (స) నన్ను అసత్యవాదిగా భావించారు. నీ అయిష్టత వ్యక్తం చేసారు అని అన్నారు. అప్పుడు ఈ వాక్యం అవతరించింది. అప్పుడు ప్రవక్త (స) నన్ను పిలిపించారు. సూరే మునాఫిఖూన్ పఠించి వినిపించారు. ఇంకా ఇలా అన్నారు. ''ఓ జైద్ నిన్ను అల్లాహ్ సత్యవంతుడుగా తీర్మానించాడు. (బుఖారీ).

---

**75-93 వాక్యాల అనువాదం**

(75) వారిలో ఆయన గనుక అనుగ్రహించి మాకు ప్రసాదిస్తే మేము దానం చేస్తాము. సజ్జనులమై ఉంటాము. అని అల్లాహ్ పై ప్రమాణం చేసిన వారు కూడా కొందరు ఉన్నారు. (76) కాని అల్లాహ్ తన అనుగ్రహం వల్ల వారికి ప్రసాదించినపుడు వారు పిసినారి గా ప్రవర్తించారు. ప్రమాణ భంగం చేసారు. (77) వారు అల్లాహ్ ఎడల చేసిన ప్రమాణ భంగం కారణంగా వారు, చెబుతూ వచ్చిన అబద్ధం కారణంగా, అల్లాహ్ వారి హృదయాలలో వారు ఆయన్ని కలుసుకునే దినం వరకు కాపట్యాన్ని

وَمِنْهُمْ
مَّنْ عٰهَدَ اللّٰهَ لَئِنْ اٰتٰىنَا مِنْ فَضْلِهٖ
لَنَصَّدَّقَنَّ وَلَنَكُوْنَنَّ مِنَ الصّٰلِحِيْنَ ۝ فَلَمَّآ
اٰتٰىهُمْ مِّنْ فَضْلِهٖ بَخِلُوْا بِهٖ وَتَوَلَّوْا وَّهُمْ
مُّعْرِضُوْنَ ۝ فَاَعْقَبَهُمْ نِفَاقًا فِيْ قُلُوْبِهِمْ
اِلٰى يَوْمِ يَلْقَوْنَهٗ بِمَآ اَخْلَفُوا اللّٰهَ مَا
وَعَدُوْهُ وَبِمَا كَانُوْا يَكْذِبُوْنَ ۝ اَلَمْ يَعْلَمُوْٓا
اَنَّ اللّٰهَ يَعْلَمُ سِرَّهُمْ وَنَجْوٰىهُمْ وَاَنَّ اللّٰهَ
عَلَّامُ الْغُيُوْبِ ۝

నాటాడు. (78) అల్లాహ్‌కు వారి రహస్యాలూ వారి కుట్రలూ సయితం తెలుసునని వారికి తెలియదా ? నిస్సందేహంగా అల్లాహ్ సమస్త అగోచర విషయాలు తెలిసినవాడు. (79) సంతోషంగా, తమ ఇష్టపూర్వకంగా విశ్వాసులు చేసే దానధర్మాలను గురించి అపహాస్యం చేస్తూ ఉంటారు. తమ కష్టార్జితం తప్ప మరేమీ లేని వారిని హేళన చేస్తారు. అల్లాహ్ వారిని హేళన చేస్తున్నాడు. వారికి వ్యధాభరితమైన శిక్ష ఉంది. (80) నీవు వారి కొరకు క్షమాపణ కోరినా, కోరకపోయినా సమానమే. ఒక వేళ నీవు వారి కొరకు డెబ్బైసార్లు క్షమాపణ కోరినా అల్లాహ్ వారిని ఎంత మాత్రం క్షమించడు. ఎందుకంటే, వారు అల్లాహ్‌నూ ఆయన ప్రవక్తనూ తిరస్కరించారు. అల్లాహ్ దుర్మార్గులకు రుజుమార్గం చూపడు. (81) ఉండిపోవటానికి అనుమతించబడినవారు. అల్లాహ్ ప్రవక్తతో వెళ్ళనందుకు, ఇంటివద్దనే ఉండిపోయినందుకు సంతోషించారు. అల్లాహ్ మార్గంలో తమ ధన ప్రాణాలకు తెగించి పోరాడేందుకు వారు నిరాకరించారు. వారిలా అన్నారు. 'ఈ ఎండలో వెళ్ళకండి'' ఇలా అను '' నరకాగ్ని దీని కంటే ఎంతో వేడిగా ఉంటుంది. వీరు అర్థం చేసుకుంటే ఎంత బాగుండేది. (82) ఇప్పుడు వారు తక్కువగా నవ్వాలి ఎక్కువగా ఏడ్వాలి. ఎందుకంటే వారు సంపాదించిన దానికి ప్రతిఫలం ఇలాంటిదే గనుక. (83) ఒక వేళ అల్లాహ్ వారి మధ్యకు నిన్ను తిరిగి తీసుకువెలితే ఎవరైనా పోరాటం కొరకు బయలు దేరటానికి నిన్ను అనుమతి కోరితే, వారి తో ఇలా చెప్పు. ''ఇక ఎంత మాత్రం మీరు నాతో రాలేరు. నా వైపు ఉండి ఏ శత్రువుతోనూ పోరాడలేరు. మీరు మొదటిసారి కూర్చుండిపోవటానికే ఇష్టపడ్డారు. ఇప్పుడు కూడా వెనుక ఉండిపోయే వారితో కూర్చుండిపోండి. (84) ఇక ముందు వారిలో ఎవరు మరణించినా వారి జనాజా నమాజును చేయకండి, వారి సమాధి వద్ద నిలబడకండి. ఎందుకంటే వారు అల్లాహ్‌నూ, ఆయన

اَلَّذِيْنَ يَلْمِزُوْنَ الْمُطَّوِّعِيْنَ
مِنَ الْمُؤْمِنِيْنَ فِي الصَّدَقٰتِ وَالَّذِيْنَ لَا يَجِدُوْنَ
اِلَّا جُهْدَهُمْ فَيَسْخَرُوْنَ مِنْهُمْ ۭ سَخِرَ اللّٰهُ
مِنْهُمْ ۡ وَلَهُمْ عَذَابٌ اَلِيْمٌ ۝ اِسْتَغْفِرْ لَهُمْ
اَوْ لَا تَسْتَغْفِرْ لَهُمْ ۭ اِنْ تَسْتَغْفِرْ لَهُمْ سَبْعِيْنَ
مَرَّةً فَلَنْ يَّغْفِرَ اللّٰهُ لَهُمْ ۭ ذٰلِكَ بِاَنَّهُمْ كَفَرُوْا
بِاللّٰهِ وَرَسُوْلِهٖ ۭ وَاللّٰهُ لَا يَهْدِي الْقَوْمَ
الْفٰسِقِيْنَ ۝ فَرِحَ الْمُخَلَّفُوْنَ بِمَقْعَدِهِمْ خِلٰفَ
رَسُوْلِ اللّٰهِ وَكَرِهُوْٓا اَنْ يُّجَاهِدُوْا بِاَمْوَالِهِمْ
وَاَنْفُسِهِمْ فِيْ سَبِيْلِ اللّٰهِ وَقَالُوْا لَا تَنْفِرُوْا فِي
الْحَرِّ ۭ قُلْ نَارُ جَهَنَّمَ اَشَدُّ حَرًّا ۭ لَوْ كَانُوْا يَفْقَهُوْنَ ۝
فَلْيَضْحَكُوْا قَلِيْلًا وَّلْيَبْكُوْا كَثِيْرًا ۚ جَزَاۗءًۢ بِمَا
كَانُوْا يَكْسِبُوْنَ ۝ فَاِنْ رَّجَعَكَ اللّٰهُ اِلٰى طَاۗىِٕفَةٍ
مِّنْهُمْ فَاسْتَاْذَنُوْكَ لِلْخُرُوْجِ فَقُلْ لَّنْ
تَخْرُجُوْا مَعِيَ اَبَدًا وَّلَنْ تُقَاتِلُوْا مَعِيَ عَدُوًّا ۭ
اِنَّكُمْ رَضِيْتُمْ بِالْقُعُوْدِ اَوَّلَ مَرَّةٍ فَاقْعُدُوْا مَعَ
الْخٰلِفِيْنَ ۝ وَلَا تُصَلِّ عَلٰٓي اَحَدٍ مِّنْهُمْ مَّاتَ
اَبَدًا وَّلَا تَقُمْ عَلٰي قَبْرِهٖ ۭ اِنَّهُمْ كَفَرُوْا بِاللّٰهِ وَ
رَسُوْلِهٖ وَمَاتُوْا وَهُمْ فٰسِقُوْنَ ۝ وَلَا تُعْجِبْكَ
اَمْوَالُهُمْ وَاَوْلَادُهُمْ ۭ اِنَّمَا يُرِيْدُ اللّٰهُ اَنْ يُّعَذِّبَهُمْ
بِهَا فِي الدُّنْيَا وَتَزْهَقَ اَنْفُسُهُمْ وَهُمْ كٰفِرُوْنَ ۝
وَاِذَآ اُنْزِلَتْ سُوْرَةٌ اَنْ اٰمِنُوْا بِاللّٰهِ وَجَاهِدُوْا مَعَ
رَسُوْلِهِ اسْتَاْذَنَكَ اُولُوا الطَّوْلِ مِنْهُمْ وَقَالُوْا
ذَرْنَا نَكُنْ مَّعَ الْقٰعِدِيْنَ ۝ رَضُوْا بِاَنْ يَّكُوْنُوْا مَعَ
الْخَوَالِفِ وَطُبِعَ عَلٰي قُلُوْبِهِمْ فَهُمْ لَا يَفْقَهُوْنَ ۝

لٰكِنِ الرَّسُوْلُ وَالَّذِيْنَ اٰمَنُوْا مَعَهٗ جٰهَدُوْا
بِاَمْوَالِهِمْ وَاَنْفُسِهِمْ ؕ وَاُولٰٓئِكَ لَهُمُ الْخَيْرٰتُ ؗ وَ
اُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ ۝ اَعَدَّ اللّٰهُ لَهُمْ جَنّٰتٍ
تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا ؕ
ذٰلِكَ الْفَوْزُ الْعَظِيْمُ ۝ وَجَآءَ الْمُعَذِّرُوْنَ مِنَ
الْاَعْرَابِ لِيُؤْذَنَ لَهُمْ وَقَعَدَ الَّذِيْنَ كَذَبُوا
اللّٰهَ وَرَسُوْلَهٗ ؕ سَيُصِيْبُ الَّذِيْنَ كَفَرُوْا مِنْهُمْ
عَذَابٌ اَلِيْمٌ ۝ لَيْسَ عَلَى الضُّعَفَآءِ وَلَا عَلَى الْمَرْضٰى
وَلَا عَلَى الَّذِيْنَ لَا يَجِدُوْنَ مَا يُنْفِقُوْنَ حَرَجٌ اِذَا
نَصَحُوْا لِلّٰهِ وَرَسُوْلِهٖ ؕ مَا عَلَى الْمُحْسِنِيْنَ مِنْ
سَبِيْلٍ ؕ وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ۝ وَّلَا عَلَى الَّذِيْنَ
اِذَا مَآ اَتَوْكَ لِتَحْمِلَهُمْ قُلْتَ لَآ اَجِدُ مَآ
اَحْمِلُكُمْ عَلَيْهِ ۪ تَوَلَّوْا وَّاَعْيُنُهُمْ تَفِيْضُ مِنَ
الدَّمْعِ حَزَنًا اَلَّا يَجِدُوْا مَا يُنْفِقُوْنَ ۝ اِنَّمَا
السَّبِيْلُ عَلَى الَّذِيْنَ يَسْتَاْذِنُوْنَكَ وَهُمْ
اَغْنِيَآءُ ۚ رَضُوْا بِاَنْ يَّكُوْنُوْا مَعَ الْخَوَالِفِ ۙ
وَطَبَعَ اللّٰهُ عَلٰى قُلُوْبِهِمْ فَهُمْ لَا يَعْلَمُوْنَ ۝

ప్రవక్తనూ తిరస్కరించారు. ఇంకా వారు తిరస్కారులుగానే మరణించారు.(85) వారి ధనమూ వారి సంతానమూ నిన్ను ప్రభావితం చెయ్యకూడదు. వీటి ద్వారా వారిని ఈ ప్రపంచంలోనే శిక్షించాలనీ వారి ప్రాణాలు అవిశ్వాస స్థితిలోనే పోవాలని అల్లాహ్ సంకల్పించాడు. (86) అల్లాహ్‌ను విశ్వసించండి, ఆయన ప్రవక్తతో కలసిపోరాడండి. అనే ఆదేశం గల సూరా ఏదైనా అవతరించినప్పుడల్లా వారిలో సామర్థ్యం గలవారే తమను పోరాటం నుండి మన్నించాలని నీకు విజ్ఞప్తి చేసారు. మేము కూర్చుండి పోయేవారితో ఉండిపోతాము. మమ్మల్ని వదలి పెట్టండి అని వారన్నారు. (87) వారు కూర్చుండిపోయే వారిలో చేరిపోవటానికి ఇష్టపడ్డారు. వారి హృదయాలపై ముద్ర వేయడం జరిగింది. అందువల్ల వారు ఏమీ అర్థం చేసుకోలేరు. (88) కాని ప్రవక్త అతనితో పాటు విశ్వాసులు తమ ధన ప్రాణాలకు తెగించి పోరాడారు. కనుక శుభాలన్నీ వీరి కొరకే. ఇంకా సాఫల్యం పొందేవారు వీరే. (89) అల్లాహ్ వారి కొరకు క్రింద కాలువలు ప్రవహించే వనాలను సిద్ధం చేసి ఉంచాడు. వాటిలో వారు కలకాల ఉంటారు. ఇదే గొప్ప సాఫల్యం. (90) ఎడారి అరబ్బులు కూడా వెనుక ఉండిపోవటానికి అనుమతి కోసం సాకులు వెదికారు. అల్లాహ్‌కూ ఆయన ప్రవక్తకూ అసత్యపు వాగ్దానం చేసిన వారు వెనుకనే కూర్చుండిపోయారు. అవిశ్వాస వైఖరిని అవలంబించిన ఎడారి అరబ్బులు త్వరలోనే వ్యధాభరితమైన శిక్షకు గురవుతారు. (91) వృద్ధులూ, వ్యాధిగ్రస్తులూ, భత్యాలు లేనివారు అయితే అల్లాహ్‌కూ ఆయన ప్రవక్తకూ చిత్తశుద్ధి తో ప్రవర్తించినంతవరకు. ఇటువంటి సజ్జనుల పట్ల ఆరోపణకు ఎలాంటి ఆస్కారము లేదు. అల్లాహ్ క్షమించేవాడూ, మన్నించేవాడూను. (92) స్వయంగా వచ్చి ''మా కొరకు వాహనాలు సమకూర్చండి'' అని నీకు విజ్ఞప్తి చేసిన వారి పట్ల కూడా ఆరోపణకు ఎలాంటి అవకాశం లేదు నీవు'' నేను మీ కోరకు వాహనాలను ఏర్పాటు చేయలేను.'' అని అన్నప్పుడే గత్యంతరం లేక వారు మరలిపోయారు. వారి కళ్ళు నుండి అశ్రువులు ప్రవహించాయి. వారు తమ ధనంతో పోరాటంలో పాల్గొనే శక్తి తమకు లేనందుకు చాలా బాధపడ్డారు. (93) అయితే ధనవంతుల పట్ల ఆక్షేపణ ఉంది. ఎందుకంటే తమను పోరాటం విషయంలో మన్నించవలసిందిగా నీకు విజ్ఞప్తి చేసారు. వారు ఇంటి వద్ద కూర్చుండిపోయే వారి లో చేరిపోవటానికి ఇష్టపడ్డారు. అల్లాహ్ వారి హృదయాలపై ముద్ర వేశాడు. అందువల్ల వారు ఏమీ తెలుసుకోలేరు.

**వాక్యాల సంబంధం : –** ఖుర్ఆన్ కపటాకారుల అనేక కుట్రలను, పన్నాగాలను బహిరంగ పర్చింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో వారితో కఠినంగా ప్రవర్తించమని ఆదేశించింది. కపటాకారులు లోపల అవిశ్వాసం ఉన్నా పైకి ముస్లిముల్లా వ్యవహరించేవారు. వీరు ప్రవక్త (స) ను ముస్లిములను ఇస్లామ్‌ని నష్టపరచడానికి తమ సాయశక్తులా ప్రయత్నించేవారు. తమ సభలలో అవిశ్వాసపు వచనాలు పలికేవారు. అసత్యపు ప్రమాణాలతో ప్రవక్త (స) ని నమ్మించేవారు. అల్లాహ్ మాకు ధనం ప్రసాదిస్తే మేము సత్కార్యాల్లో ఆ ధనాన్ని ఖర్చుపెడతామని కపటాకరులు అనేవారు. కాని అల్లాహ్ వారికి ధనం ప్రసాదించగానే పిసినారిగా మారిపోయారు. ఇతరుల్ని కూడా ఆపేవారు. కపటాకరులు ఒక వేళ యుద్ధమే వస్తే ప్రాణాలకు తెగించి పోరాడుతామని అనేవారు. కాని యుద్ధం సంభవిస్తే ఏవో సాకులు చెప్పి యుద్ధంలో పాల్గోనేవారు కాదు. ఇంకా ఇతరుల్ని కూడా పాల్గోనకుండా వారించేవారు.

**75–93 వాక్యాల వ్యాఖ్యానం : –** కొందరు కపటాకారులు. ''ఒకవేళ అల్లాహ్ వారికి ధనం ప్రసాదిస్తే, దైవ మార్గంలో ఖర్చు పెట్టి పుణ్యాత్ముల్లో చేరిపోతామని'' అల్లాహ్ పై ప్రమాణం చేసారని ఈ వాక్యంలో పేర్కొనబడింది. ఆ తరువాత వారు ఆ వాగ్దానాన్ని భంగపరిచారు. తమ నోటి మాటను కూడా విలువ ఇవ్వలేదు. ఇంకా పిసినారులుగా ప్రవర్తించారు. దీని ఫలితంగా అల్లాహ్ వారి మనసులను కపటత్వానికి నిలయాలుగా మార్చాడు. అల్లాహ్ వారి సంకల్పాలను, నిర్ణయాలను, కుట్రలను తెలుసుకునేవాడని ఇంకా అగోచర జ్ఞానం గలవాడని వారికి తెలియదా ? వీరు అసత్యపు ప్రమాణాలు చేస్తున్నారని ధనం రాగానే ధనం మైకంలో అంతా మరచిపోతారని పిసినారిగా వ్యవహరిస్తారని అల్లాహ్‌కు ముందే తెలుసు. ఎందుకంటే అల్లాహ్ సమస్త విషయాలు క్షుణ్ణంగా తెలిసినవాడు.

79 వ వాక్యంలో కపటాకారులు నిరంతరం ముస్లిములపై ఆరోపణాస్త్రాలు సంధించేవారు. అల్లాహ్ మార్గంలో ధ్యానం చేసేవారిని చూపుగోలును అంటగట్టే వారు. ఎవరైనా కాయాకష్టం చేసి సంపాదించిన దాన్ని అల్లాహ్ మార్గంలో ఖర్చుపెడితే అల్లాహ్‌కు ఇంత చిన్న మొత్తం ఎంత మాత్రం అవసరం లేదు అని అనేవారు. ముహమ్మద్ బిన్ ఇస్‌హాఖ్ ఇలా అంటున్నారు.'' ప్రవక్త (స) అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయమని ప్రోత్సహిస్తే అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ నాలుగువేలు అల్లాహ్ మార్గంలో దానం చేసారు. ఇంకా ఆసిమ్ బిన్ అదీ వంద సేర్ల ఖర్జూరం దానం చేసారు. అది చూసి కపటాకారులు ఇది కేవలం చూపుగోలు అని అన్నారు. అబూఅఖీల్ తన కూలి డబ్బులతో ఒకసేరు ఖర్జూరం తెచ్చి ఉన్న ఖర్జూరాలపై వేసాడు. అది చూసి కపటాకారులు ఎగతాళి చేసారు. ఇంకా అల్లాహ్ కి ఈ ఒక సేరు ఖర్జూరం అవసరం లేదు అని హాస్యంగా మాట్లాడారు. అల్లాహ్ విశ్వాసులను అవహాస్యం చేసినందుకు తగిన ప్రతీకారం తీర్చుకుంటానని ఇంకా వారిని అవమానానికి గురిచేస్తానని, విశ్వాసులను ఉన్నత స్థానాలు ప్రసాదిస్తానని వాగ్దానం చేస్తాడు.

80 వ వాక్యంలో అల్లాహ్ ప్రవక్త (స) కపటాకారులు క్షమాపణకు అర్హులు కారని, మీరు వారి కొరకు క్షమాపణ కోరినా కోరకపోయినా సమానమే అని తెలియపర్చటం జరిగింది.

# ఎవరు దరిద్రుడు ?

దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు.
"దరిద్రుడు అంటే ఎవరో తెలుసా మీకు ?"
సహాబాలు విన్నవించుకున్నారు, "దిర్హములు, దీనార్లు వస్తుసామాగ్రి ఏమీలేని వాడిని మేము దరిద్రుడు అని భావిస్తున్నాము."
దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు.
"నా ఉమ్మత్‌లో దరిద్రుడు ఎవరంటే
అంతిమదినం నాడు నమాజ్, రోజా జకాత్‌లతో సహా అన్నిరకాల ఆరాధనల్ని తనవెంట తెచ్చుకుంటాడు కాని వాటితో పాటే అతడు ఎవరినైనా తిట్లు తిట్టి ఉండవచ్చు, ఎవరిపైనైనా అపవాదు వేసి వుండవచ్చు. ఒకరి సొమ్ము హరాం మార్గంలో తిని ఉండవచ్చు. ఒకరి రక్తాన్ని అధర్మంగా చిందించి ఉండవచ్చు, ఎవరినైనా అకారణంగా కొట్టి ఉండవచ్చు, అటువంటప్పుడు అతని పుణ్యాలు ఆ హక్కుదారులకు ఇచ్చి వేయబడతాయి. ఒకవేళ (అతని) పుణ్యాలు అన్నీ ఖర్చయిపోయిన తర్వాత కూడ హక్కులు తీరకపోతే, బాధితుల పాపాలు అతని ఖాతాకు జమ అవుతాయి.
ఇక అతడ్ని నరకంలో పడవేయడం జరుగుతుంది.
(సహీహ్ ముస్లిం గ్రంథంలో హజ్రత్ అబూ హురైరా (రజి) ఉల్లేఖనం)

Printed by : M.S. Printers : 09313987551, 09312314092